




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం 25, మే, 2025




## జిల్లా కలెక్టర్ ఆలోచనలోనుంచి

# మరో మార్గదర్శకం

జిల్లాలో బయోచార్‌తో ముందుకు వెళ్ళాలి : కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం,సూర్య (మేజర్‌న్యూస్)- తక్కువ గాలితో ఎండిపోయిన మొక్కలు, పనికిరాని చెట్ల కొమ్మలను కాల్చడం ద్వారా ఏర్పడే శాశ్వత కార్బన్ నిల్వతో కూడిన బొగ్గే బయోచార్” అని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు.ప్రకృతి వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడేలా బయోచార్ తయారీకి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ప్రాధాన్యత ఇస్తున్నారు.ఈ దిశగా ఆయన కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయం పక్కనే స్వయంగా మొట్టమొదటి ప్రయోగాత్మక ప్రదర్శనను నిర్వహించారు. ముందుగా ఒక ఖాళీ డ్రమ్ తీసుకొని దాని కింద భాగంలో గాలి ప్రవేశించేలా రంధ్రాలు చేశారు. ఆ డ్రమ్‌ను మూడు సిమెంట్ రింగుల మధ్య ఉంచి, అడుగులో ఎండిన ఆకులు వేసి మంట వెలిగించారు. పైభాగంలో ఎండిపోయిన, పనికిరాని మొక్కల భాగాలను వేసి, డ్రమ్‌కి మూత పెట్టారు.

2లో

## ప్రణాళికాబద్ధంగా యువతకు

# ఉపాధి కల్పన చర్యలు




7లో

- 80 కు పైగా కంపెనీలలో 5 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించేలా మెగా జాబ్ మేళా నిర్వహణ
- 100 కోట్లతో వైరా ప్రాంతానికి సాగునీరు అందించే రాజీవ్ కెనాల్ పూర్తి చేసాం
- 9 వేల కోట్ల రూపాయలతో రాజీవ్ యువ వికాసం క్రింద స్వయం ఉపాధి ప్రోత్సాహం
- వైరా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సి.ఎం.

- ఆరుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ఐచర్ వ్యాన్, కారు, 5 మొబైల్ ఫోన్ల సీజ్



## రూ. 3 కోట్ల 49 లక్షల విలువ చేసే

# గజాయి స్వాధీనం



కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)- వాహన తనిఖీలలో రూ 3 కోట్ల 49 లక్షల విలువ చేసే నిషేదిత గంజాయిని జిల్లా పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. టేకులపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఉదయం 11:30 గంటలకు విశ్వసనీయ సమాచారం మేరకు టేకులపల్లి పోలీసులు, సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్ సమీపంలో గల ఏసిప సులానగర్ మినిస్ట్రీ చర్చ్ వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఈ వాహన తనిఖీలలో ఎస్కార్ట్ గా వస్తున్న కారు నెంబర్ హెచ్ ఆర్ 05బి కే 6032, హెచ్ ఆర్ 63ఈ 7315 అను నంబరు గల ఐచర్ వ్యాన్ ను ఆపి తనిఖీ చేయగా 698 కిలోల ప్రభుత్వ నిషేదిత గంజాయిని గుర్తించడం జరిగింది. పట్టుకున్న గంజాయి విలువ సుమారుగా రూ 3కోట్ల 49,లక్షలు ఉంటుందని తెలిపారు. ఐచర్ వ్యానులో ఉన్న ముగ్గురు వ్యక్తులను, కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. నిషేధిత గంజాయిని అమ్మిన వ్యక్తులపైన,కొనుగోలు చేసిన వ్యక్తులు, రవాణా చేస్తున్న వ్యక్తులందరిపై కేసు నమోదు చేసి అట్టి రవాణాకు ఉపయోగించిన ఐచర్, కారు ను, 5 మొబైల్ ఫోన్లను కూడా సీజ్ చేసారు.

2లో

## సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లలా సాగుతున్న

# ప్రజా ప్రభుత్వ పాలన

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- నిర్ణీత గడువులోపు గ్రామాలలో అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి




7లో



## అభివృద్ధి పనులను వర్షాకాలంలోపు పూర్తి చేయాలి

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు

- నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు
- రఘునాథపాలెం మండలంలో పర్యటించి మైనర్ బ్రిడ్జి, రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



6లో

# జిల్లా కలెక్టర్ ఆలోచనలోనుంచి మరో మార్గదర్శకం

మొదటి పేజీ తరువాయి



రింగుల మధ్యలోనూ ఆకులు, పొట్లులు వేసి మంట పెట్టడంతో లోపల ఏర్పడే పొగ తక్కువగా ఉంటుంది. తక్కువ ఆక్సిజన్‌లో కాలిన మొక్కలు బూడిదగా మారకముందే వాటిని నీటితో చల్లార్చితే, ఏర్పడిన బొగ్గును బయోచార్ అంటారని కలెక్టర్ స్వయంగా ప్రదర్శించారు.దీనిని పొడి లాగా చేసి పంటపొలాల్లో వాడితే మంచి ఫలితాలు ఇస్తాయని పేర్కొన్నారు, దీనికి పశు మూత్రం జోడించి ఉపయోగిస్తే మరింత ఫలితం ఉంటుందని తెలిపారు.

## బయోచార్ అంటే ఏమిటి?

బయోచార్ అంటే ఏమిటి? కలెక్టర్ మాటల్లో...బయోచార్ అనేది పంట మిగులు, ఎండిపోయిన మొక్కలు, చెట్ల కొమ్మలు వంటి జీవ పదార్థాలను తక్కువ ఆక్సిజన్ ఉన్న పరిస్థితుల్లో కాల్చి తయారుచేసే ప్రకృతి మిత్ర పదార్థం. ఇది శాశ్వతంగా కార్బన్ నిల్వ చేస్తూ, నేల ఆరోగ్యాన్ని పెంపొందించే గుణాలు కలిగి ఉంటుంది. బయోచార్ ఉపయోగాలను కలెక్టర్ వివరిస్తూ... మట్టిలో జీవ పదార్థం పెంపు, నీటి నిల్వ సామర్థ్యం మెరుగుదల, ఎరువుల అవసరం తగ్గింపు, వాతావరణ మార్పుల ప్రతికూలతలను తగ్గించే శాశ్వత కార్బన్ నిల్వ, నేల స్థిరంగా ఉండేలా చేయడం వంటి ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు.పంట అనంతరం మిగిలిన మొక్కల చెత్త, గ్రామ శుభ్రపరిచే పనుల్లో వెలువడే చెట్ల భాగాలు వంటి వనరులు విరివిగా లభిస్తున్నాయి. వీటిని వినియోగించి గ్రామస్థాయిలో చిన్న బయోచార్ యూనిట్లు ఏర్పాటు చేస్తే, రైతులకు ఆర్థికంగా లాభదాయకంగా ఉండటమే కాకుండా, స్వయం ఉపాధికి మార్గం సుగమమవుతుంది. ఇది ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే ఉత్తమ మార్గంగా నిలుస్తుందని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు.

# ఆయిల్ ఫామ్ పంట రైతులకు అధిక ఆదాయం ఇస్తుంది

## ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు



**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)–** ఆయిల్ ఫామ్ సాగువలనే గిరిజన రైతులు బాగుపడ్డారని ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అచ్యుతరావు మాట్లాడుతూ దమ్మపేట మండలంలో ఆయిల్ ఫామ్ పంట రైతులకు అధిక ఆదాయం తెచ్చిపెడుతుందని,ఆయిల్ ఫాం సాగు చేస్తున్న రైతులు మండలంలో రోజురోజుకు పెరుగుతున్నారన్నారు. ముఖ్యంగా గిరిజన రైతులు అధికంగా ఆయిల్ ఫామ్ పంట వైపు మొగ్గు చూపుతున్నారని,ఈ క్రమంలో రెండెకరాలు మూడు ఎకరాలు ఉన్న రైతులు ఎక్కువగా పామాయిల్ పంట వేసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. పేద రైతులు బాగుపడటం ఇష్టంలేని.కొంతమంది ప్రైవేట్ ఫ్యాక్టరీల యాజమాన్యాలు కొంతమంది వ్యక్తుల ద్వారా తెలంగాణ ఆయిల్ ఫేడ్‌లో ఆఫ్ టైప్ మొక్కలు ఉన్నాయని దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కొంతమంది ప్రైవేట్. కంపెనీలకు వత్తాసు పలుకుతున్నారని, పేద గిరిజన హరిజన రైతులు బాగుపడటం ఇష్టం లేని కొంతమంది బడా వ్యక్తులు వ్యవసాయ మంత్రి తుమ్మల పైన లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. అలాంటి వ్యక్తులను గిరిజన సమాజం సహించదని హెచ్చరించారు.

# 50వ ఏటలో అడుగు పెడుతున్నా ఖమ్మం రోటరీ క్లబ్













**ఖమ్మం :** సరిగ్గా ఇదే మాసం, ఇదే రోజు 1976వ సంవత్సరంలో ఖమ్మం రోటరీ క్లబ్ ఆవిర్భవించింది . ఎన్. మధుర బాబు అధ్యక్షుడిగా ఖమ్మంలో ఈ రోటరీ క్లబ్ స్థాపన జరిగింది . ఆనాటి నుంచి ఎన్నెన్నో సేవా కార్యక్రమాలతో ముందుకు సాగిన ఖమ్మం రోటరీ క్లబ ప్రస్తుతం 49వ సంవత్సరం పూర్తి చేసుకుంటూ 50వ సంవత్సరంలో అడుగు పెట్టబోతోంది . ఈ సుదీర్ఘకాలంలో రోటరీ క్లబ్ తన సేవా కార్యక్రమాలను బహుముఖాలుగా విస్తరించుకుంది . తన ప్రస్థానంలో క్లబ్ ఉచితంగా కృత్రిమ కాళ్ళ పంపిణీ , సగం ధరలకే డయాగ్నొస్టిక్ సెంటర్ ను ప్రారంభించి , విశేషమైన సేవలకు శ్రీకారం చుట్టింది . ఖమ్మం నగరంలో రోటరీ నగర్ అనే ప్రాంతం రోటరీ క్లబ్ వల్లనే ఉద్భవించింది . పేదలకు ఇళ్ల స్థలాలు సాధించిన ప్రాంతానికి రోటరీ క్లబ్ కారణంగా రోటరీ నగర్ ఏర్పాటు అయింది . ఆ సమయంలో ఆ ప్రాంతంలోనే చాలాకాలం తన విధులు నిర్వహించిన రోటరీ క్లబ్ అనంతర కాలంలో ప్రస్తుతం ఎన్ ఎస్ పి రోడ్డులో కొత్త బస్టాండ్ కి సమీపంలో 3 వేల గజాల విస్తీర్ణం లో , 2001లో క్లబ్ సొంత భవనం నిర్మాణం పూర్తి చేసుకొని , విస్తృత స్థాయి సేవలకు సన్నాహాలు ప్రారంభించింది. 1990లో లింబ్ సెంటర్ ను ప్రారంభించి , జైపూర్ టెక్నాలజీతో కూడిన కృత్రిమ కాళ్ళను ఇక్కడే తయారుచేసి , కాళ్లు లేని పేదలకు ఉచితంగా అందజేయడం ప్రారంభించింది . ఇప్పటివరకు సుమారు 13 వేల మంది లబ్ధిదారులకు కృతిమ కాళ్ళను పంపిణీ చేసింది . వ్యక్తిగత ప్రయోజనాలకు మాత్రమే పరిమితం కాకుండా సామూహిక ప్రయోజనాలకు సైతం రోటరీ క్లబ్ తన సేవలను వినియోగిస్తోంది . ఖమ్మం జిల్లాలోనే గల పాపటపల్లి పంచాయతీ కేంద్రంలో ఉన్నటువంటి బుగ్గ వాగు పై 32 లక్షల వ్యయంతో లిఫ్ట్ ఇరిగేషన్ కు కూడా వితరణ చేసింది . ఫలితంగా 305 గ్రామాలు , 315 ఎకరాలలో వ్యవసాయం చేస్తున్న సన్న కారు రైతులకు లబ్ది కలుగజేసింది . ప్రభుత్వాల కన్నా ముందు పోలియో నివారణకు పోలియో చుక్కలను వేసే కార్యక్రమాన్ని మొదలుపెట్టిన రోటరీ క్లబ్. ప్రపంచంలో కేవలం పాకిస్తాన్ , ఆఫ్ఘనిస్థాన్ దేశాలను మినహా ఇస్తే ప్రపంచంలో పోలియో ను అంతం చేసింది . ప్రస్తుతం ఖమ్మం రోటరీ క్లబ్ అధ్యక్షులుగా నల్లమోతు రవీంద్ర నాథ్ , కార్యదర్శి హరి శ్రీనివాస్ , డిస్టిక్ గవర్నర్ పలివేల భూషణ్ రావు , డిప్యూటీ గవర్నర్ దొడ్డప్ప నేని సాంబశివరావు నేతృత్వంలో ఈ 2024 – 25 ఆర్థిక సంవత్సరంలో కొత్తగా రోటరీ క్లబ్ ఆవరణలో సగం ధరలకే వివిధ పరీక్షలకు డయాగ్నొస్టిక్ సెంటర్ ను పేదల అభ్యున్నతికి 20 లక్షల ఖర్చుతో ఏర్పాటు చేయడం ద్వారా మరోసారి రోటరీ క్లబ్ తన సేవ తత్పరతను చాటుకుంది . వీటన్నిటితో పాటు పేద ప్రజానీకానికి బోర్ వెల్స్ , హ్యాండ్ బోర్ వెల్స్ , గేదెలు , వీల్ చైర్స్ , ట్రై సైకిల్ లను ఉచితంగా లబ్ధిదారుడి కొద్ది భాగస్వామ్యంతో కుట్టు మిషన్ లను తన నిరంతర సేవా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఏడాది అందజేస్తోంది . అదేవిధంగా ప్రతి సంవత్సరం లింబ్ ( మొబైల్ ) క్యాంపులను జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తోంది. ఖమ్మం నగరంలో కనీ విని ఎరుగని రీతిలో మొదటిసారిగా మున్నేరు వరద అనేక నది పరివాహక ప్రాంతాలను నిండా ముంచింది. ఆయా ప్రాంతాలలో నివసించే పేద ప్రజలు అన్ని రకాలుగా నష్టపోయారు . ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సేవా సస్థలు ముందుకు వచ్చి, సహాయ సహకారాలు అందజేస్తున్న క్రమంలో రోటరీ క్లబ్ ఈ సమయంలో చేసిన సేవా కార్యక్రమాలు ఎంతో అమూల్యమైనవి . నిరాశ్రయులై సహాయక శిబిరాలలో దాచుకున్న 2005 మందికి భోజనాలు , వంటసామాగ్రితో కూడిన కిట్లను , వరద ప్రభావిత కళాశాలలో , పాఠశాలలో బెంచీలు , కాంపౌండ్ వాల్స్ ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేసింది . వరద బాధితులకు 25 లక్షలు , ఆయా స్కూల్లకు 16 లక్షలు ఖర్చు చేసి , అందరికన్నా ముందు తన సేవలను వినియోగించింది . ఖమ్మం జిల్లా లో ప్రస్తుతం 105 రోటరీ క్లబ్ లు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అంద చేస్తున్నాయి .ఈ సంవత్సరం కొత్తగా ఖమ్మం రోటరీ క్లబ్‌లో ఐదుగురు సభ్యులు చేరగా మరో 9 మంది కొత్త సభ్యులు చేరనున్నారు . ప్రస్తుత 2024 – 25 ఆర్థిక సంవత్సర కాలంలో సుమారు 1000 మందికి లింబ్ ( కృత్రిమ కాళ్ళ ) ను 40 లక్షల వ్యయంతో వితరణ గావించిన ఖమ్మం రోటరీ క్లబ్ , 50 వ సంవత్సరంలో అడుగుపెడుతున్న నేపథ్యంలో 50 కొత్త ప్రాజెక్టులను అమలు చేయాలని నిర్ణయించుకుంది . తమ సొంత నిధులను కూడా వెచ్చించి , సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులకు ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ అభినందిస్తూ తమ శుభాకాంక్షలు ప్రకటిస్తున్నారు. ఖమ్మం రోటరీ క్లబ్ మరిన్ని వ్యక్తిగత , సామూహిక ప్రజా ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ మరిన్ని సేవలను విస్తృతంగా తలా పెట్టాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు . ఇదిలా ఉండగా రోటరీ క్లబ్ సభ్యుల సేవనిరత , క్లబ్ లా పనితీరుకు ఈ ఉదంతం గుర్తు చేసుకోక తప్పదు. ఉభయ తెలుగు రాష్ట్రాలు , 105 క్లబ్ ల గవర్నర్ ( 3150 ) ఆర్ టి ఎన్ కాట్ర గడ్డ శరత్ చౌదరి పిలుపుమేరకు 105 రోటరీ క్లబ్బులు, ఖమ్మం రోటరీ క్లబ్ కేవలం మూడు రోజులలో వరద ప్రభావిత ప్రజానీకం సహాయార్థం యుద్ధ ప్రతిపాదికపై 35 లక్షల రూపాయలను సేకరించి పంపిణీ చేయడం విశేషం .

# పంజాబ్ నేషనల్ బ్యాంకును ప్రారంభించిన సింగరేణి సంస్థ సీఎండీ బలరామ్





**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)** – కొత్తగూడెంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారి మొదటి బ్రాంచ్‌ను సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ ఈ బ్యాంకు ద్వారా కొత్తగూడెంలోని పలు పరిశ్రమలకు, ప్రజలకు ఎన్నో రకాలుగా సేవలు అందించడం, అంతేకాకుండా పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా సింగరేణి సంస్థలోని కార్మికులకు రూ 1 కోటి 25 లక్షలు ప్రమాద భీమా,కాంట్రాక్టు కార్మికులకు రూ.40 లక్షల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. కార్మికులకు ఈ బ్యాంక్ ద్వారా ఉత్తమ సేవలు అందించాలని బ్యాంకు ఉన్నతాధికారులను సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ డిప్యూటీ జీఎం, సికింద్రాబాద్ సర్కిల్ హెడ్ సుజిత్ కుమార్ ఝా, జీఎం(పర్సనల్) వెల్ఫేర్, సీఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జి ఎం (సెక్యూరిటీ) లక్ష్మీనారాయణ, ఏజిఎం (పర్సనల్) రాజేంద్రప్రసాద్, డిజిఎం (పర్సనల్) ముకుంద సత్యనారాయణ, డివైపీ.ఎం బి.సుశీల్ కుమార్ పాల్గొన్నారు.

# రూ 3 కోట్ల 49 లక్షల విలువ చేసే గంజాయి స్వాధీనం

మొదటి పేజీ తరువాయి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సీలేరు అటవీ ప్రాంతం నుండి హర్యానా రాష్ట్రం, కురుక్షేత్ర ప్రాంతానికి అక్రమంగా ఈ గంజాయిని రవాణా చేస్తున్నట్లు విచారణలో తేలింది. పట్టుబడిన నిందితులందరూ కురుక్షేత్ర జిల్లాకు చెందిన ప్రిన్స్ కుమార్ ఆదేశాలతో పార్సిల్ సర్వీస్ మాటున గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడ్డారు. పట్టుబడిన ఇద్దరు వ్యక్తులను జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టునకు తరలించారు. నిషేధిత గంజాయి అక్రమ రవాణాను సమర్ధవంతంగా అడ్డుకుని నిందితులను చాకచక్యంగా పట్టుకున్న టేకులపల్లి సిఐ టి.సురేష్, ఎస్సై ఏ .రాజేందర్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు, సిబ్బందిని జిల్లా ఎస్పి రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

# తుపాకీ గుండ్లకు ఎదురొడ్డి నిలిచిన ధీశాలి గిరిప్రసాద్

### సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం

### సీపీఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా గిరి ప్రసాద్ వర్ధంతి



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) –** కార్మిక, కర్షక, పేద ప్రజల హక్కులకోసం నిరంతరం పోరాడిన నల్లమల గిరిప్రసాద్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా మిగిలిపోయాడని, భూపోరాటాలకు నాయకత్వం వహించి లక్షలాది ఎకరాలను పేదలకు పంచిన ఘనత గిరిప్రసాద్‌కు దక్కుతుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు సిపిఐ మాజీ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు నల్లమల గిరిప్రసాద్ 29వ వర్ధంతి శనివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో ఘనంగా నిర్వహించారు. తొలుత గిరిప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి మౌనం పాటించి నివాళులర్పించారు.అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అప్పటి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ దృవతారగా వెలుగొందిన గిరిప్రసాద్ జీవితం, ఆయన చేసిన త్యాగం నేటి తరం కార్యకర్తలకు, నాయకులకు స్పూర్తిదాయకమని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాలను నడిపించడంలో కీలకపాత్ర పోషించిన గిరిప్రసాద్ లేని లోటును పరిపూర్త చేయాల్సిన భాద్యత అందరిపై ఉందన్నారు. నిజాం నిరంకుశపాలనకు వ్యతిరేఖంగా ఆంధ్ర మహాసభ సాగించిన ఉద్యమం గురించి అద్యయనం చేసి ఉన్నత విద్యను, ఆస్తులను సైతం వదిలివేసి ఉద్యమబాట పట్టిన నల్లమల సాయుధ పోరాటాన్ని బలోపేతం చేశాడని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్వంచ తాలుకా కేంద్రంగా గెరిల్లా దళాలకు నాయకత్వం వహించిన ఆయన గిరి దళం పేరుతో గిరిజన ప్రాంతాల్లో ఉన్న పోడు భూమి సమస్యలు, భూస్వామ్య వ్యవస్థ కు వ్యతిరేకంగా సాయుధ పోరాటంలో తన దళ సభ్యులు సోయం గంగులు, ఉయ్యాల పుల్లయ్య, కోంఢ్రు చిన్న నాగులు, తదితర సహచరులుగా, పాల్వంచ, ములకలపల్లి, దమ్మపేట, భూర్గంపాడ్, కొత్తగూడెం, ప్రాంతాలలో దళాలు జరిపిన దాడుల్లో గిరి ప్రసాద్ నాయకత్వం వహించిన గొప్ప ఆదర్శ నాయకుడు అని, సీపీఐ పార్టీ రాష్ట్ర ,జాతీయ ఉప కార్యదర్శి గా, యంయల్ఎ, యంపీగా ప్రజలకు సేవలను అందించారని కొనియాడారు.అప్పటి ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి రాజ్యసభ సభ్యుడిగా పనిచేసిన గిరిప్రసాద్ జిల్లా అభివృద్ధికి, పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాడన్నారు. ఆయన చూపిన పోరాట మార్గంలో పయనిస్తూ నమ్మిన సిద్ధాంతాలను నెరవేర్చినప్పుడే నిజమైన నివాళి అర్పించిన వాళ్లమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, వీ పద్మజ, గుండాల నాగరాజు, ప్రజాసంఘాల నాయకులు చెన్నయ్య, అన్నరాపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, శానగరపు శ్రీను, నరహరి నాగేశ్వరరావు, మనేం వెంకన్న, నిమ్మల రాంబాబు, రామాచారి, బీవీ సత్యనారాయణ, కరీం, ఖాసీం, బిల్లా రంగయ్య, కృష్ణ, భీమా నాయక్, పాల్గొన్నారు.

# వృత్యంతర శిక్షణను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలి

### రాష్ట్ర పరిశీలకులు సైట్ డైరెక్టర్ విజయలక్ష్మి





**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)–** రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న వృత్యంతర శిక్షణను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పరిశీలకులు సైట్ డైరెక్టర్ విజయలక్ష్మి పేర్కొన్నారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కొమ్ముగూడెంలో జరుగుతున్న భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాన్ని ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాల ఆధారంగా, జూన్ 12 నుంచి మొదలవుతున్న నూతన విద్యా సంవత్సరంలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారిని కూడా విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వర చారి మాట్లాడుతూ ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి అని, విద్యార్థుల కోసం నిరంతరం సబ్జెక్టు పట్ల అవగాహనను పెంపొందించుకోవలసిన బాధ్యత ఉంటుందన్నారు.ఈ శిక్షణలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఉపాధ్యాయుల ద్వారా వినడం సంతోషకరంగా ఉందని తెలియజేశారు.అనంతరం నూతన విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఇవ్వబోతున్న యూనిఫామ్ స్టిచ్చింగ్ ను పరిశీలించేందుకు పాల్వంచలోని నెహ్రూ నగర్ లో నిర్వహిస్తున్న స్టిచ్చింగ్ సెంటర్ ను సందర్శించారు.ఈ సందర్భంగా టైలర్ లను ఉద్దేశించి మాట్లాడుతూ జూన్ 12 నాటికి ఒక జత యూనిఫామ్ ను సిద్ధం చేసి విద్యార్థులకు ఇచ్చేందుకు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని టైలర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి ఎస్.కె సైదులు, ఎస్‌హెచ్‌జి సభ్యులు, మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు ఉద్యమ ధ్రువతార "గిరిప్రసాద్"

### తుపాకీ గుండ్లకు ఎదురొడ్డి నిలిచిన దీశాలి నల్లమల

### లక్షలాది ఏకరాల భూమిని పేదలకు పంచిన ఘనత గిరిప్రసాద్

### నేటితరం కమ్యూనిస్టులకు గిరిప్రసాద్ ఆదర్శం

### సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా

### సిపిఐ జిల్లా కార్యాలయంలో ఘనంగా నల్లమల 29వ వర్ధంతి



**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)–** కార్మిక, కర్షక, పేద ప్రజల హక్కులకోసం నిరంతరం పోరాడిన నల్లమల గిరిప్రసాద్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని, భూపోరాటాలకు నాయకత్వం వహించి లక్షలాది ఎకరాలను పేదలకు పంచిన ఘనత గిరిప్రసాదుకు దక్కుతుందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కార్యదర్శి ఎస్ కె.సాబీర్‌పాషా అన్నారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, సిపిఐ మాజీ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శి,మాజీ రాజ్యసభ సభ్యులు నల్లమల గిరిప్రసాద్ 29వ వర్ధంతిని శనివారం శేషగిరిభవన్‌లో ఘనంగా నిర్వహించారు. తొలుత గిరిప్రసాద్ చిత్రపఠానికి పూలమాలలు నివాళులర్పించారు.అనంతరం జరిగిన సమావేశంలో సాబీర్‌పాషా మాట్లాడుతూ అప్పటి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ దృవతారగా వెలుగొందిన గిరిప్రసాద్ జీవితం, ఆయన చేసిన త్యాగం నేటి తరం కార్యకర్తలకు, నాయకులకు స్పూర్తిదాయకమని అన్నారు.నిజాం నిరంకుశపాలనకు వ్యతిరేఖంగా ఆంధ్ర మహాసభ సాగించిన ఉద్యమం గురించి అద్యయనం చేసి ఉన్నత విద్యను, ఆస్తులను సైతం వదిలివేసి ఉద్యమబాట పట్టిన నల్లమల సాయుధ పోరాటాన్ని బలోపేతం చేశాడని కొనియాడారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి రాజ్యసభ సభ్యుడిగా పనిచేసిన గిరిప్రసాద్ జిల్లా అభివృద్ధికి, పేదల సంక్షేమంకోసం నిరంతరం కృషి చేయాడన్నారు.కమ్యూనిస్టు ఉద్యమాలను నడిపించడంలో కీలకపాత్ర పోషించిన గిరిప్రసాద్ లేని లోటును పరిపూర్త చేయాల్సిన భాద్యత అందరిపై ఉందన్నారు. ఆయన చూపిన పోరాట మార్గంలో పయనిస్తూ నమ్మిన సిద్ధాంతాలను నెరవేర్చినప్పుడే నిజమైన నివాళి అర్పించిన వాళ్లమవుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు కొరిమి రాజ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, భూక్యా శ్రీనివాస్, కేశవరావు, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌సిసి క్యాంపులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

### అభినందించిన జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) –** ఎనిమిదవ గర్ల్స్ బెటాలియన్ తెలంగాణ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 14 నుండి 23 వరకు పిటిసి మామునూరులో జరిగిన ఎన్ సిసి క్యాంపులో ఎన్‌సిసి డ్రిల్ టెస్ట్ బాలురు విభాగంలో మొదటి బహుమతి అకీల్ అహ్మద్, అమ్మాయిల విభాగంలో సాయి ప్రియ సాధించారు.అదేవిధంగా ఫైరింగ్ మొదటి బహుమతి సంజయ్, రెండవ బహుమతి ఆకీల్ అహ్మద్, క్విజ్‌లో మొదటి బహుమతి జ్ఞానేశ్వర్ అండ్ టీమ్, 800 మీటర్ల పరుగు పందెంలో తేజేంద్ర, రెండవ బహుమతి సాయి ఈశ్వర్ లిఖిత్, 200 మీటర్ల పరుగులో తేజేంద్ర, మురళీకృష్ణ, రెండవ బహుమతి, గడ్ ఆఫ్ హానర్‌లో స్పెషల్ అప్పిరియన్స్ కేటగిరిలో మాధవ్, కార్తీక్ గెలుపొందారు.శనివారం గెలుపొందిన విద్యార్థులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి ప్రత్యేకంగా విద్యార్థులను అభినందించారు, పాఠశాల పేరు ప్రఖ్యాతలను పెంపొందించి ఇంక ఎంతో మందికి విద్యార్థులకు ఆదర్శవంతంగా నిలవాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ, ఎన్‌సిసి అధికారి వీరు నాయక్, పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి

### జిల్లా బాక్సింగ్ ప్యాట్రాన్ యెర్రా కామేష్



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) –** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని సీనియర్ బాక్సర్,జిల్లా బాక్సింగ్ ప్యాట్రాన్ యెర్రా కామేష్ అన్నారు. మంచిర్యాలలో శనివారం నుండి ప్రారంభమైన టైసన్ కప్ ఓపెన్ స్టేట్ బాక్సింగ్ పోటీలలో భాగంగా బౌట్ పోటీలను ప్రారంభించారు. ఈ సంధర్భంగా కామేష్ మాట్లాడుతూ ప్రతీ పోటీల్లో గెలుపు ఓటములు సహజమని గెలుపొందిన వారు ఇంకా శ్రమిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, ఓటమి చెందిన వారు మరింత సాధన చేసి భవిష్యత్ లో గెలుపొందుటకు కృషి చేయాలన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా సక్రమమైన మార్గంలో వెళ్తూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. ప్రస్తుత తరుణంలో బాక్సింగ్ పోటీలను నిర్వహించడం ఆషామాషీ విషయం కాదని బాక్సింగ్ పోటీలను నిర్వహిస్తున్న వారిని అభినందించారు. బాక్సింగ్ పోటీలు విజయవంతం కావాలని ఆకాక్షించారు. అనంతరం తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ అసోసియేషన్ వారు యెర్రా కామేష్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎల్లయ్య బండారి, సర్వేశ్, వినయ్, బాబీ, సోనూ తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాకు యువతను తరలించిన కాంగ్రెస్ నాయకులు

### అధిక సంఖ్యలో జాబ్ మేళాకు నిరుద్యోగ యువత





**జూలూరుపాడు,సూర్య(మేజర్‌న్యూస్)–** వైరా నియోజకవర్గ కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మెగా జాబ్ మేళాలో జూలూరుపాడు మండల నిరుద్యోగ యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.మండల పరిధిలోని పడమట నర్సాపురం,కాకర్ల, పాపకొల్లు, బేతాళ్లపాడు, పలు గ్రామపంచాయతిల నుంచి యువతను మెగాజాబ్ మేళాకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బస్సులు ఏర్పాటు చేసి తరలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి,సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎంపీఓ తులసి రామ్, ఏఎస్ఐ మల్లయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగీలాల్ నాయక్,హెడ్ కానిస్టేబుల్ దయానంద్, యువజన కాంగ్రెస్ భద్రాద్రి జిల్లా ఉపాధ్యక్షులు నవీన్ రాథోడ్, మండల నాయకులు లేళ్ల గోపాల్ రెడ్డి, తోట శ్రీనివాసరావు, హరీష్, బానోత్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# త్వరగా కోలుకోవాలి..

### జర్నలిస్ట్ రిషికి ఆర్ పి వి ఫౌండర్ సయ్యద్ సాదిక్ అలీ బృందం పరామర్శ..



**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొంది ఖమ్మం నగరంలోని తన నివాసం వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆంధ్రజ్యోతి క్రైమ్ రిపోర్టర్ శబరీష్ (రిషి )ని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి బృందం శనివారం పరామర్శించింది. ఖమ్మం లోని వారి స్వగృహంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.. త్వరగా కోలుకోవాలని, ఆహార నియమాలకు చెందిన పలు సూచనలు చేశారు.. పరామర్శించిన వారిలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక పాలేరు నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ నజీరుద్దీన్ నేలకొండపల్లి మండల అధ్యక్షులు సుభాని తదితరులున్నారు..

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం రూరల్ సూర్య మేజన్ న్యూస్ :** ఎదులాపురం మున్సిపాలిటీ,నడిమి తండా నందు బానోత్.బాబు,పద్మ గార్ల కుమారుడు అవినాష్ %ড% లక్ష్మీ పావని ల వివాహ వేడుక కార్యక్రమం వారి స్వగృహం నందు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ పాల్గొని నూతన వధూవరులను నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.

# ఆర్టిఏ కమిషనర్ పి వీ శ్రీనివాసరావుకు టీజేఎఫ్ ఘన సన్మానం



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్ :** సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ పివీ శ్రీనివాసరావు ను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా జర్నలిస్టుల బృందం ఘనంగా సన్మానించారు. ఖమ్మం వాసి పివీ శ్రీనివాసరావుకు ఆర్టిఏ సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ గా తెలంగాణ ప్రభుత్వం నియమించిన సందర్భంగా నగరంలోని ఐఎంఏ హాల్లో ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన కార్యక్రమంలో ఆయనను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... సీనియర్ జర్నలిస్ట్ గా పనిచేసిన పివీ శ్రీనివాసరావు మన ఖమ్మం వాసి కావడం సంతోషదాయకమని, విద్యార్థి దశ నుంచి అలుపెరగని పోరాటాలు నిర్వహించి అసంచలమైన దృఢ సంకల్పంతో ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ అందరి మన్ననాలు పొందిన పివీ శ్రీనివాసరావుకు ఆర్టిఐ కమిషనర్ గా ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు. ఆయన పైన కష్టానికి తగిన ఫలితం లభించినట్లు అయిందని, ప్రజల శ్రేయస్సు కోసం మరింత వన్నె తేవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీజేఎఫ్ జాతీయ నాయకులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు మందులో ఉపేందర్, వనం నాగయ్య, టీఎస్ చక్రవర్తి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు , నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు యల్లమందల జగదీష్, కర్రిషా అశోక్, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, జిల్లా నాయకులు రామారావు, పోన్నేబోయిన పానకాలరావు, ఉల్లోజు రమేష్, మూల జీవన్ రెడ్డి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, నల్లమోతు శ్రీనివాస్, మందుల వెంకటేశ్వర్లు, యాదగిరి, ప్రజా వాక్యం వెంకటేశ్వర్లు, నరేష్, మోహన్,పి. వి. తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియాన్ని సందర్శించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి








### సింథటిక్ ట్రాక్ నిర్మాణ పనుల పరిశీలన

### నిర్మాణ వ్యాయాన్ని ఇంకా తగ్గించే అవకాశాలున్నాయంటూ సూచనలు

### వివిధ క్రీడాంశాల్లో శిక్షణ పొందుతున్న చిన్నారులను కలిసి ప్రోత్సహించిన రామ సహాయం

**ఖమ్మం:** నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియాన్ని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి శనివారం సాయంత్రం సందర్శించారు. కొత్తగా నిర్మాణం చేపట్టిన సింథటిక్ ట్రాక్ పనులను పరిశీలించారు. అందుకు సంబంధించిన మ్యాప్ ను చూసి.. రూ. 8.5 కోట్లతో చేపడుతున్న ఈ ట్రాక్ నిర్మాణ వ్యయాన్ని ఇంకా తగ్గించే అవకాశాలు ఉంటాయని అన్నారు. ఇందుకు సంబంధించి.. జిల్లా క్రీడల అధికారి తుంబూరు సునీల్ రెడ్డి కి పలు సూచనలు చేశారు. ట్రాక్ వెంట తగ్గించాల్సిన పనుల గురించి ఎంపీ వివరించారు. కచ్చితంగా సూచనలు పాటిస్తామని.. అధికారులు అన్నారు.ఏఅథ్లెటిక్స్, జిమ్, క్రికెట్, స్విమ్మింగ్ పూల్, షటిల్, టేబుల్ టెన్నిస్ , బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం క్రీడాకారులతో మాట్లాడి ఉత్సాహం నింపిన ఎంపీ.. సర్దార్ పటేల్ స్టేడియంలోని అథ్లెటిక్ క్రీడాకారులతో ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడారు. అప్పట్లో సరైన ట్రాక్ లేక రన్నింగ్ ప్రాక్టీస్ చేసేందుకు పడిన ఇబ్బందులను వివరించారు. తాను జాతీయస్థాయిలో రన్నింగ్ టోర్నీలో పాల్గొన్నానని అన్నారు. క్రికెట్ నెట్ లో ప్రాక్టీస్ చేస్తున్న ప్లేయర్ల వద్దకు వెళ్లి.. బాగా ఆడాలని సూచించారు. ఈ సందర్భంగా చప్పట్లు కొడుతూ ఘన స్వాగతం పలికారు. ఉషు క్రీడా శిబిరాన్ని సందర్శించగా.. తమ ప్రతిభ పాటవాలను వారు ప్రదర్శించగా.. ఎంపీ అభినందించారు. షటిల్, టెన్నిస్ క్రీడాకారులతో మాట్లాడి.. మరింతగా రాణించాలని సూచించారు. బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియాన్ని సందర్శించి.. కాసేపు గేమ్ ఆడి ఉత్సాహపరిచారు. బాస్కెట్ బాల్ క్రీడాకారుల్లో జోష్ నింపారు. వాకర్లకు సౌకర్యాలు కల్పిస్తాం.. ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాల మైదానంలో.. వాకర్లను ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి కలుసుకున్నారు. వారితోపాటు వాకింగ్ చేసి.. సమస్యలు తెలుసుకున్నారు. విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాల్సిందిగా.. అవసరమైన చోట స్తంభాలు వేయాల్సిందిగా కోరగా.. కచ్చితంగా త్వరలోనే ఇవన్నీ ఏర్పాటు చేయిస్తామని ఎంపీ రఘురాంరెడ్డి అభయవ్విగా.. వారంతా కృతజ్ఞతలు తెలిపారు.

# సిపిఐ ఆధ్వర్యంలోనల్లమల్ల గిరి ప్రసాద్ 29వ వర్ధంతి

### గిరిప్రసాద్ ఆశయ సాధనకై కృషి చేద్దాం

### సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** జూలూరుపాడు సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటయోధుడు, సిపిఐ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి, జాతీయ మాజీ ఉప ప్రధాన కార్యదర్శి మాజీ రాజ్యసభ సభ్యులు నల్లమల్ల గిరి ప్రసాద్ 29వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు నల్లమల్ల గిరిప్రసాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో లక్షలాది నిరుపేదలకు భూ పోరాటంలో భూమిని పంచిన మహనీయుడని పేర్కొన్నారు. గిరిప్రసాద్ అందించిన పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. చివరి శ్వాస వరకు పేదల సంక్షేమం కోసం నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తూ పాలకవర్గాలపై గిరి ప్రసాద్ అనేక ప్రజా పోరాటాల నిర్వహించారని తెలిపారు. ఆయన ఆశయాల సాధనకై ఉద్యమించాలని గుండెపిన్ని వెంకటేశ్వర్లు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కె నాగుల్ మీరా, సిపిఐ నాయకులు గార్లపాటి వీరభద్రం,ఎస్కె చాంద్ పాషా, చెరుకుమల్లి రామకృష్ణ,కొట్టే శ్రీను,నిమ్మటూరి లచ్చయ్య, పత్తిపాటి మహేష్, దేవినేని రాము, శివ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 14 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నాం







### ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

### బుద్ధారంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరు

### పార్టీ శ్రేణులందరికీ అండగా ఉంటామని అభయం

**నేలకొండపల్లి :** తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం కోసం ఇప్పటికే రూ. 14కోట్లతో పనుల ప్రణాళిక రూపొందించినట్లు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఇటీవల అశ్వారావుపేట నియోజకవర్గంలోని ఆదివాసీ గ్రామంలో వంద శాతం సీసీ రోడ్లు పూర్తి చేయించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రణాళిక ప్రకారం ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కింది స్థాయి కార్యకర్తలందరికీ అండగా నిలుస్తామని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, బొందయ్య, మామిడి వెంకన్న, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని, తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాలో సింగరేణి సెక్యూరిటీ, సిబ్బంది సేవలు భేష్

వైరా టౌన్(సూర్య న్యూస్):-



వైరాలో ఎమ్మెల్యే రాం దాస్ నాయక్ ఆధ్వర్యం లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చొరవతో సింగరేణి సహకారంతో జరిగిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో కొత్తగూడెం సింగరేణి జిఎం సాల్మన్ రాజు పరివేక్షణలో ఆయన సూచనల మేరకు సింగరేణి సెక్యూరిటీ,సిబ్బంది అందించిన సేవలు హర్షనీయమని పలువురు కొనియాడారు. జాబ్ మేళాకొచ్చిన యువతకు పలు సూచనలు చేస్తూ వారికి సహకరిస్తూ ఓపికతో విధులు నిర్వహించి అందరితో శభాష్ అనిపించుకున్న సింగరేణి సెక్యూరిటీ సిబ్బందికి నిరుద్యోగ యువత అభినందనలు తెలిపారు. వీరికి సహకార తోడ్పాటు అందించిన జిఎం సాల్మన్ రాజును వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ ఆఫీసర్ అభిలాష్ మరియు జూనియర్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, క్లర్క్ మోహన్ రెడ్డి, సిబ్బంది అనుకరాజు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నోడికి రాయతీలు పేదలకు భారాల- గాయం తిరుపతిరావు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు రాయితీలు కలిపిస్తూ పేదలకు మాత్రం బారాలు మోపుతున్నారని తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతి రావు అన్నారు. గ్రామీణ పేదలకు బువ్వ పెడుతున్న ఉపాధి హామీ చట్టాన్ని కూడా ఎత్తివేయాలని కుట్రలు చేస్తున్నారని ఈ కుట్రలకు వ్యతిరేకంగా ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఈ నెల 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని గాయం పిలుపునిచ్చారు. చలమల సూర్యనారాయణ భవనంలో జరిగిన సమావేశంలో గాయం తిరుపతిరావు మాట్లాడారు. మోడీ 11 సంవత్సరాల పాలనలో ప్రజలపైన భారాలు మోపడం తప్ప వారికి చేసింది ఏమీ లేదని విమర్శించారు. దేశవ్యాప్త పోరాట ఫలితం 2005లో వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి అనేక రకాలైన కొర్రీలు పెడుతూ కొత్త కొత్త జీవోలు తీసుకొచ్చి చట్టాన్ని ఎత్తివేయాలనే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. కూలీలకు రోజు కూలీ 600 ఇవ్వమంటే 307 రూపాయలు నిర్ణయించ 150 వందల నుంచి 200 రూపాయలు ఇవ్వడం ఏమిటి అని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి 6 కోట్ల పని దినాలు అవసరం ఉంటే 3 కోట్ల పని దినాలను కల్పించడమేమిటి అని కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని తిరుపతిరావు ప్రశ్నించారు. చట్టంలో కార్మికులు తాగడానికి నీళ్లు, నీడ కోసం టెంటు, మెడికల్ కిట్టు లాంటి మౌలిక సౌకర్యాలు ఉంటే వాటిని అమలు చేయడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. సిఐటియు రాష్ట్ర నాయకులు చలమాల విట్టల్ రావు మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వాలు రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న వేతనాలు విడుదల చేసి కొత్త జాబ్ కార్డులు ఇచ్చి నూతన పనిముట్లు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇచ్చి పర్మినెంట్ చేసి జీతాలు పెంచాలని, ప్రమాదంలో గాయపడిన కార్మికులకు ఉచిత వైద్యం అందించాలని, చనిపోతే 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, సంవత్సరానికి 200 వందల రోజుల పని దినాలు కల్పించి రోజు కూలీ 600 ఇవ్వాలని కోరారు. వీటి సాధన కోసం 30వ తేదీన నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు వందలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తడికమల చిరంజీవి, ఖండే సత్యం, చిట్టి మోదుల కృష్ణ,బెజవాడ సాయి శేషు, బల్లి అబ్రహం, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారులతోనే జిల్లా సమగ్ర అభివృద్ధి..

**-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**-కూసుమంచిలో ప్రముఖ వ్యాపారి బోనగిరి ఆంజనేయులును పరామర్శించిన మంత్రి తుమ్మల**

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...



జాతీయ రహదారుల నిర్మాణంతోనే ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. కూసుమంచిలో శనివారం ప్రముఖ వ్యాపారి ఆర్యవైశ్య నాయకులు భువనగిరి ఆంజనేయులు, వారి కుటుంబ సభ్యులు ఆర్యవైశ్య సంఘం నాయకులు రాజేంద్రప్రసాద్, సీనియర్ జర్నలిస్ట్ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. వారితో ఆప్యాయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఖమ్మం సూర్యాపేట జాతీయ రహదారి నిర్మాణం పూర్తి కావడంతో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు . అదేవిధంగా ఖమ్మం దేవలపల్లి గ్రీన్ఫీల్డ్ హైవే రహదారి పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు. ఈ హైవే ఏర్పాటు తో ఉత్తర దక్షిణాది ప్రాంతాలు అనుసంధానం అవుతాయని తెలిపారు. హైవేల నిర్మాణం కారణంగా జిల్లా సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు అదేవిధంగా పారిశ్రామిక అభివృద్ధి, రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రయాణం ఆలస్యం ఆదా, వాహనాల క్షేమం, తక్కువ సమయంలో గమ్యానికి చేరుకోవచ్చని తెలిపారు. రవాణా సదుపా యం, సమాచార వ్యవస్థ ఉంటే ఆ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి సాధి స్తుందని అన్నారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారులన్నీ పూర్తయ్యేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి వెంట నాయకులు ఎండీ హాఫీజుద్దీన్, పెంద్ర అంజయ్య, రామా శ్రీను, సెట్రామ్ నాయక్, చందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు. ఆంజనేయులును పరామర్శించిన సండ్ర, స్వర్ణ అదేవిధంగా సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య రాష్ట్ర మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు మద్దినేని స్వర్ణ కుమారి.. బోనగిరి ఆంజనేయులును వేరువేరుగా పరామర్శించారు.

## ఉపాధి హామీ చట్టం రక్షణకే జరిగే ధర్నాను జయప్రదం చేయండి

**- వ్య,కా,స రాష్ట్ర కమిటీ సభ్యులు . జాజిరి శ్రీనివాస్ .**



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

వామపక్షాల బలం, ఒత్తిడితో యూపీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ అన్నారు. శనివారం సత్తుపల్లి మండలంలోని బేతుపల్లి గ్రామ ఉపాధి హామీ కూలీలను ఉద్దేశించి జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈజీఎస్ చట్టానికి ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం బడ్జెట్లో నిధులు తగ్గించి, పేదలకు ఉపాధిని దూరం చేయాలని చూస్తుందన్నారు, ఉపాధి పథకంలో కొలతలు విధానం, రెండు పూటల పని, పని ప్రదేశంలో ఫోటో దించడం వంటి కొత్త నిబంధనలతో పనుల పట్ల పేదలకు ఆసక్తి సన్నగిల్లు తుందన్నారు , గుట్టలు, పంట కాలువలలో పని చేస్తున్న క్రమంలో చాలా తక్కువ వేతనాలు పడుతున్నాయి అన్నారు, అవి కూడా వారం,వారం చెల్లించడం లేదన్నారు, 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలి కొలతలతో సంబంధం లేకుండా రూ. 600 లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, మేట్లకు పారితోషికం, పని ప్రదేశాల్లో మంచినీరు, టెంట్లు, మెడికల్ కిట్, పారా, గడ్డ పలుగు, తట్టల సౌకర్యం కల్పించకుండా కూలీల పట్ల వివక్షత కొనసాగుతుందని అన్నారు, ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు పెంచాలన్నారు, బేతు పల్లి లో ఫీల్డ్ అసిస్టెంట్ ఖాళీ పోస్టుని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు . రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ పక్క ఇల్లు అర్హులైన వారందరికీ ఇవ్వాలన్నారు, ప్రజా సమస్యలపై ఈనెల 30న ఖమ్మం కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు, ధర్నాకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు బెజవాడ లక్ష్మీనారాయణ, గుంజి సత్యం, నిర్మల, అలివేలు, రాంబాబు, జ్యోతి, జగపతిరావు, సీతారత్నం, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మోడల్ స్కూల్లో ఐదు రోజుల శిక్షణ..

**-ఉపాధ్యాయ శిక్షణ తరగతులు ముగింపు.. ఎంఈఓ జయరాజు**



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి మే 24) మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాలలో భాషను ఎఫ్ఎల్ఎన్(భాష గణిత కనీస సామర్థ్యాల సాధన కార్యక్రమం)ఐదు రోజుల వృత్యంతర ఇన్ సర్వీస్ మండల స్థాయి ఎస్జిటి ఎఫ్ఎల్హెచ్ఎం డీఎస్సీ 2008 ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం ది.20.05. 2025 నుండి 24.05.2025 సింగరేణి మండలం తెలంగాణ మోడల్ స్కూల్ కారేపల్లి నందు ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని ఈ శిక్షణ తరగతులకు మండల విద్యాశాఖ అధికారి డి జయరాజు కోర్స్ డైరెక్టర్ గా వ్యవహరిస్తూ శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలిస్తూ.. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సలహాలు సూచనలు చేస్తూ ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగించటం జరిగిందని ఆయన తెలిపారు. ఈ శిక్షణలో ఉపాధ్యాయులకు బోధన వ్యూహాలు ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాలను పాఠశాల స్థాయిలో విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధింపజేసేలా తరగతి గదిలో ఉపాధ్యాయులు విద్యార్థులకు గుణాత్మకమైన బోధన గ్రంథాలయ నిర్వహణ పిటిఎం నిర్వహణ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచుటకు పాఠశాల పునః ప్రారంభానికి ముందే వేసవి సెలవులోనే ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి సంసిద్ధత చేయడం కోసం జిల్లా స్థాయిలో మండలం నుండి ఎనిమిది మంది మండల రిసోర్స్ పర్సన్స్ కు శిక్షణ ఇవ్వడం జరిగింది . శిక్షణ తీసుకున్న మండల రిసోర్స్ పర్సన్స్ మండలంలో పనిచేస్తున్న సుమారు 120 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఐదు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ శిక్షణ కార్యక్రమానికి మండల రిసోర్స్రిసోర్స్ పర్సన్ గా ఈ మండల రిసోర్స్ పర్సన్స్ బి శ్యామ్ లాల్,ఎల్ లక్ష్మణ్,బి శ్రీను బి రామకోటి ఎండి జాకీర్ బాబా,కే బాలాజీ,మోహన్,బి వీరన్న రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరించారు. అదేవిధంగా రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఎండి బాబు ఉపాధ్యాయులను ఉద్దేశించి వారి యొక్క అనుభవాన్ని పంచుకున్నారు, సింగరేణి మండలంలో జేడిఏవి మాదారం పాఠశాలలో పదవ తరగతిలో మండల ఫస్ట్ వచ్చిన చాగంటి సాయి మన్వితను సింగరేణి మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండలంలో గల అన్ని ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వర్షాకాలం లోపు పూర్తి చేయాలి....

-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావులి

-నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

-రఘునాథపాలెం మండలంలో పర్యటించి మైనర్ బ్రిడ్జి, రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం, సూర్య బ్యూరో మే -24:

చేపట్టిన అభివృద్ధి పనులను వర్షాకాలం లోపు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.శనివారం మంత్రి, రఘునాథపాలెం మండలం కోటపాడు గ్రామంలో ఎస్సి కాలనీ నందు సి.ఆర్.ఆర్. (ఎస్.సి.పి.) నిధులు 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో





చేపట్టిన అంతర్గత సిసిరోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు, ఎఫ్.డి.ఆర్. నిధులు 99 లక్షల రూపాయల అంచనా వ్యయంతో కోయచలక కమలాపురం రహదారిపై చేపట్టిన మైనర్ బ్రిడ్జి పున: నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ కోటపాడు గ్రామంలో చేపట్టిన అంతర్గత సిసి రోడ్లు, డ్రైన్, మైనర్ బ్రిడ్జి నిర్మాణ పనులు వర్షాకాలం లోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలో



ఉంటున్న పేద ప్రజలకు మొదటి దశలో ఎంపిక చేసి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని మంత్రి ఆదేశించారు. గ్రామంలోని అంగన్వాడి కేంద్రానికి కాంపౌండ్ వాల్, కమ్యూనిటీ హాల్ నిర్మాణం ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం కమిషనరేట్లో పట్టుబడిన 90.706 కిలో ల గంజాయి దహనం

ఖమ్మం (సూర్య బ్యూరో):





వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నేతృత్వంలో శనివారం శాస్త్రీయ పద్ధతిలో దహనం చేశారు.ఖమ్మం పోలీస్ కమిషనరేట్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన, సీజ్ చేసిన 90.706 కిలోల ఎండు గంజాయిని అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, టాస్క్ ఫోర్స్ ఏసీపీ రవి పర్యవేక్షణలో ఖమ్మం జిల్లా తల్లాడ మండలం గోపాల్‌పేట గ్రామంలో ఉన్న ఏడబ్ల్యూఎం కన్సల్టెన్సీ బైయో వెస్టేజ్ బర్నింగ్ ప్లాంట్ లో దహనం చేశారు.ఖమ్మం వన్ టౌన్, త్రీ టౌన్ , ఖమ్మం రూరల్, ఖానాపురం హావేలి, కూసుమంచి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం, వైరా, తల్లా డ, సత్తుపల్లి, వేంసూరు, వివిం బంజర, ఏన్కూర్ పోలీస్ స్టేషన్లకు సంబంధించిన 17 కేసుల్లో గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలు జరిపిన నేరస్థులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు అడిషనల్ డీసీపీ తెలిపారు. జిల్లా పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయి సరకును కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల ఆధారంగా పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు నిర్వీర్యం చేశామన్నారు.కార్యక్రమంలో సీసీఆర్బీ సిఐ స్వామి, తల్లాడ ఎస్సై కొండలరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీ ఏ కమీషనర్ పి. వి కి టియుడబ్ల్యూజె (ఐజెయు) అభినందనలు


ఖమ్మం (సూర్య బ్యూరో):



రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ గా నియమితులైన సినియర్ జర్నలిస్ట్ ,ఖమ్మం నగర వాసి పి వి శ్రీనివాస్ రావు కు టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా కమిటి అభినందనలు తెలిపింది. కమీషనర్ గా నియమితులైన అనంతరం తొలిసారిగా జిల్లాకు చేరుకున్న ఆయణ్ణి శనివారం పి. వి మిత్ర బ్రందం ఆధ్వర్యంలో స్థానిక ఐ ఎం ఏ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన అభినందన సభలో టియుడబ్ల్యూజె (ఐజెయు) తరుపున సన్మానించి అభినందనలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్ రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారీ,ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్,సీనియర్ జర్నలిస్ట్ ,ఆంధ్రజ్యోతి బ్యూరో చీఫ్ నలజాల వెంకట్రావ్, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల భూపాల్ రావు,యూనియన్ జిల్లా కోశాధికారి జనత శివ,జనార్దనాచారి,నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్,ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం, సూర్య పత్రిక బ్యూరో చీఫ్ పసుపులేటి సత్యనారాయణ,ఏలూరి వేణుగోపాల్ రావు,కొత్తూరి రమేశ్,నారాయణ రావు ,మామిడాల మంజుల తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన సభలో జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు మాట్లాడూ రాజ్యాంగ పరమైన సమాచార హక్కు చట్టం కమీషనర్ గా జర్నలిస్టుగా అవకాశం దక్కడం జర్నలిస్టు సమాజానికి ఎంతో గర్వకారణమని,గతంలో కూడా సినియర్ జర్నలిస్టులు కట్టా శేఖర్ రెడ్డి, బుద్దా మురళీ లు అవకాశం దక్కిందన్నారు.సమాచార శాఖ హక్కు చట్టంకు గత కొంత కాలంగా కమీషనర్లు లేక వేలాది ధరఖాస్తులు పేరుకుపోయాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఈ సందర్భంగా సూచించారు.

## వైరా మండలం టిడిపి అధ్యక్ష కార్యదర్శులు ఎన్నిక ఏకగ్రీవం

:-కిలారు సురేందర్ గాలి రామకృష్ణ



వైరాసూర్యమేజర్ న్యూస్::

వైరా మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం పరిశీలకులుగా వచ్చిన ఖమ్మం పార్లమెంటరీ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం వైరా మండల పార్టీ గ్రామ శాఖ పార్టీ బాధ్యుల సమక్షంలో వైరా మండల పార్టీ అధ్యక్షుని ఎన్నిక ఏకగ్రీవం. అధ్యక్షునిగా కిలారు సురేందర్ రామకృష్ణ లను డాక్టర్ వాసిరెడ్డి నామనాదం నియామక పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చెరుకూరి చలపతిరావు, రైతు సంఘం నాయకులు అమరనేని వేణుగోపాలరావు, మండదపు మధుసూదన్ రావు, చావా కాంతారావు, బొలెపల్లి శ్రీనివాసరావు ప్రముఖ వ్యాపారవేత్త కొమిరి శెట్టి శ్రీధర్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దళిత భూములల్లో అన్యాయంగా రాళ్లు పాతించిన ఎమ్మార్వోపై తీవ్ర నిరసన

-కూసుమంచిలో ఎమ్మార్వో కార్యాలయం ఎదుట దళితుల ధర్నా

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...



మండలంలోని గట్టు సింగారం గ్రామానికి చెందిన దళిత రైతులు లంజపల్లి ఈదయ్య మరియు కలకొండ వీరస్వామిలు గత 50 ఏళ్లుగా సేద్యం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఆ భూమిపై దాదాపు ఐదు లక్షల రూపాయల వ్యయంతో లెవెలింగ్ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. కానీ ఇటీవల కాలంలో ఒక ప్రైవేట్ వ్యక్తికి దారిగా అవసరం అంటూ, ఎమ్మార్వో కరుణ శ్రీ పది నెలలుగా ఈ రైతులను బెదిరిస్తూ తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నారు.ఈ వేధింపులు దళిత రైతుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినప్పటికీ అధికారులు చొరవ చూపలేదు. దళితుడు లంజపల్లి ఈదయ్య అనే రైతు ఈ ఒత్తిళ్లను తట్టుకోలేక దురదృష్టవశాత్తు ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన జరిగింది.ఇటీవల డ్యూటీ తరువాత ప్రైవేట్ సెటిల్మెంట్లకు మద్దతుగా, ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఎమ్మార్వో కరుణశ్రీ వ్యక్తిగతంగా రాళ్ళు పాతిస్తూ, “మట్టితోల్తాం, రోడ్డు వేస్తాం” అంటూ బెదిరించడం పట్ల గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో గట్టుసింగారం గ్రామానికి చెందిన దళిత కుటుంబాల నుండి సుమారు 50 మంది పైగా దళితులు కూసుమంచి ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు.ఈ సందర్భంగా సంఘటన స్థలానికి వచ్చిన ఆర్డీవోను రైతులు ప్రశ్నించగా, ఆర్డీవో స్పందించి ఎమ్మార్వోకి సమస్యను పరిష్కరించాలని స్పష్టంగా ఆదేశించారు. అనంతరం ఎమ్మార్వో కరుణ శ్రీ దిగివచ్చి భవిష్యత్తులో అట్టి దళిత భూములకు నష్టం కలిగించకుండా, గ్రామస్థుల సమక్షంలో రైతులతో చర్చించి పరిష్కారం కోసం ముందుకు వస్తామని హామీ ఇచ్చారు.రైతులకు మట్టితోలమని చెప్పిన వ్యక్తిని ఆగమనించేందుకు చర్యలు తీసుకుంటామని, వచ్చే రెండు రోజుల్లో సమస్య పూర్తిగా పరిష్కారమవుతుందని అధికారులు స్పష్టం చేయడంతో ధర్నా తాత్కాలికంగా విరమించబడింది.ఈ సంఘటన దళితుల భూములకు రక్షణ కల్పించాల్సిన అవసరాన్ని మరియు అధికార వ్యవస్థ దళితులకు ఏ విధంగా న్యాయం చేయాలో స్పష్టంగా నిరూపిస్తుంది. భవిష్యత్తులో ఇలాంటి దౌర్జన్యాలకు తావులేకుండా, భూములపై పూర్తి హక్కులు కలిగిన రైతులకు న్యాయం జరగాలని ప్రభుత్వాన్ని, ఉన్నతాధికారులను కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో బి.డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోపె వినయ్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ పాలేరు నియోజకవర్గ అధ్యక్షులు భారీ మల్హార్ యాదవ్, గ్రామ పెద్దలు పెరుగు సైదుబాబు యాదవ్, బొజ్జ ఉపేందర్ మాదిగ, మేడేపల్లి ఉపేందర్, చాట్ల రత్నమ్మ,పిట్ట రాజు,కాలకొండ నీలమ్మ,రమాదేవి,చట్ల పెద్ద భద్రయ్య, కలకొండ లక్ష్మీనారాయణ మోదుగు లక్ష్మి పిట్ట రమాదేవి కలకొండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లలా సాగుతున్న ప్రజా ప్రభుత్వ పాలన....

-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

-నిర్ణీత గడువులోపు గ్రామాలలో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలి

-తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం, సూర్య బ్యూరో మే -24:**
సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లల ప్రజా ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శనివారం మంత్రి, తిరుమలాయపాలెం కూసుమంచి మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తిరుమలాయపాలెం మండలం రాకాసి తండా నుండి మన్నెగూడెం వరకు 375 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు, పాతర్లపాడు క్రాస్ రోడ్ నుండి రావి చెట్టు తండా రోడ్డు వరకు 27 కోట్ల అంచనా విలువతో రెండు వరుసల రహదారిగా అభివృద్ధి పరుచు పనులు, మహ్మదాపురంలో బోడతండ నుండి సుబ్లేడు, మేడిదపల్లి రోడ్డు నుండి భవాని గుడి వరకు 315 లక్షలతో బిటి రోడ్డు, తెట్టెలపాడు గ్రామంలో ఏడు అంతర్గత సిసి రోడ్లు, గోపాలపురం నుండి జల్లేపల్లి వరకు 38 కోట్ల రూపాయిలతో రెండు వరసల రహదారి పనులకు, చిన్న పోచారం నుండి కిష్టాపురం తాళ్ళచెరువు జెడ్పి రోడ్డు వరకు 280 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. జీళ్ళచెరువు గ్రామంలో సూర్యాపేట- అశ్వరావుపేట రోడ్డు నందు 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామం, మండలంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే, అభివృద్ధి పనులు సైతం చేపట్టామని, పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి లకు ప్రాధాన్యత నిస్తూ పాలన సాగిస్తుందని అన్నారు. ప్రభుత్వం రేషన్ కార్డు ద్వారా నిరుపేదలకు ఉగాది నుండి సన్న బియ్యం సరఫరా చేస్తుందని, ఇందిరమ్మ కమిటి అందించిన జాబితా ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను మొదటి విడతలో నిరుపేదలకు అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎక్కడా చిన్న పొరపాటు జరగడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పథకం క్రింద యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చామని, యాసంగి సీజన్ లో కూడా రైతులకు బోనస్ చెల్లిస్తామని అన్నారు.రైతులకు ఉన్న భూ సమస్యలను అధికారులు నేరుగా గ్రామాలకు వచ్చి పరిష్కరించే దిశగా భూ భారతి చట్టం ద్వారా చర్యలు తీసుకునా న్నమని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ క్రింద పేద కుటుంబానికి కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం అందించేందుకు పరిమితిని 10 లక్షలకు పెంచామని అన్నారు. పేదల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500





రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, గ్రామీణ నిరుపేదలకు ఇచ్చిన భరోసా ప్రకారం చిత్తశుద్ధితో పనిచేస్తామని, ఇచ్చిన ప్రతి మాటను పేదవానికి చేర్చడానికి చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి అన్నారు.మంత్రి తన పర్యటనలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, హౌస్సింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఏడిఏ సరిత, తిరుమలా యపాలెం తహసీల్దార్ లూథర్స్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, కూసుమంచి మండల తహశీల్దార్ కరుణశ్రీ, ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా యువతకు ఉపాధి కల్పన చర్యలు.....

-డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు,-80 కు పైగా కంపెనీలలో 5 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించేలా మెగా జాబ్ మేళా నిర్వహణ

-100 కోట్లతో వైరా ప్రాంతానికి సాగునీరు అందించే రాజీవ్ కెనాల్ పూర్తి చేసాం

-9 వేల కోట్ల రూపాయలతో రాజీవ్ యువ వికాసం క్రింద స్వయం ఉపాధి ప్రోత్సాహం

-వైరా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సి.ఎం.





**ఖమ్మం, సూర్య బ్యూరో మే -24:**
యువతకు ఉపాధి కల్పనకు ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.5 వేలకు పైగా మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో వైరా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను రాష్ట్ర డిప్యూటీ సిఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఉద్యోగ మేళాలో 80 కు పైగా కంపెనీలు పాల్గొని, 5 వేల మందికి పైగా ఉద్యోగాలు ఇవ్వడానికి కంపెనీ ప్రతినిధులు ముందుకు వచ్చారని , యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అన్ని మార్గాలు అన్వేషించి అమలు చేస్తున్నామని అన్నారు. రాజకీయాలకు అతీతంగా మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, దీనిని అందరూ వినియోగించుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. యువత వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని, చిన్న ఉద్యోగం ఐనా ముందు జాయిన్ కావాలని, ప్రతి నిమిషం విలువైనదని, ఉద్యోగం చేస్తూ కూడా యువత తమ అభివృద్ధి, లక్ష్యాల సాధన కోసం ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉండాలని డిప్యూటీ సీఎం సూచించారు.యువత అనేక ఆశలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొందని, కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించ లేకపోయారని, యువతకు ఉపాధి అవకాశాలు చూపించడంలో వైఫల్యం చెందారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం రాగానే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేశామని, యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా చర్యలు తీసుకోవాలని చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి సంవత్సరంలోనే 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, గ్రూప్ 1, గ్రూప్ 2 పరీక్షలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. పట్టణాలలో మెగా జాబ్ మేళా ను నిర్వహిస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు 9 వేల కోట్ల పెట్టుబడితో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నామని అన్నారు. వైరా శాసనసభ నియోజకవర్గ పరిధిలో మెగా జాబ్ మేళా కార్యక్రమంలో 8 వేలకు పైగా యువత రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వీరిలో చాలా మందికి నేడు ఉపాధి లభిస్తుందని అన్నారు. వైరా నియోజకవర్గ పరిసరాలలో ఉన్న నాగార్జున సాగర్ కాల్వ, వైరా చెరువు, ఇతర చెరువులకు సమృద్ధిగా నీరు అందించేందుకు సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద ప్రత్యేకంగా రాజీవ్ కేనాల్ ను 100 కోట్ల రూపాయలతో పూర్తి చేశామని అన్నారు.వైరా చెరువు కాల్వల పునరుద్ధరణ కోసం 44 కోట్లు మంజూరు చేశామని అన్నారు. చిన్న నీటి బొట్టు వదలకుండా రైతుల పొలాలకు సాగునీరు మళ్లించేలా చర్యలు చేపట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. రైతులకు దాదాపు 21 వేల కోట్లతో 2 లక్షల రూపాయలు రుణమాఫీ పూర్తి చేశామని, రైతు భరోసా క్రింద 18 వేల కోట్లు బడ్జెట్ లో పెట్టామని అన్నారు. పంట భీమా అమలు చర్యలు తీసుకుంటున్నామని, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందించామని, డ్రిప్ ఇరిగేషన్ కు సబ్సిడీ అమలు చేస్తున్నామని అన్నారు.ఆర్వోఎఫ్ఆర్ పట్టాలకు సాగునీరు సౌకర్యం కల్పించేందుకు 12 వేల 600 కోట్లతో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభించామని, ఈ పథకం క్రింద 2 లక్షల 10 వేల ఎకరాల భూములలో బోర్లు, సోలార్ మోటార్, డ్రిప్ ఇరిగేషన్ అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. పేదలకు రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, ఈ సంవత్సరమే 5 లక్షల రూపాయల విలువైన ఇందిరమ్మ ఇళ్లు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3 వేల 500 మంజూరు చేస్తామని, రాబోయే ఐదు సంవత్సరాల పాటు డ్వాక్రా సంఘాలకు లక్ష కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించనున్నామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణ చేస్తున్నదని తెలిపారు.నిరుపేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో వైరా నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, యువతకు అవసరమైన స్కిల్ అందించేందుకు ఐటిఐ కళాశాలలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ గా అప్ గ్రేడ్ చేశామని అన్నారు. కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో సింగరేణి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహణ చాలా సంతోషంగా ఉందని అన్నారు. జాబ్ మేళా కు దాదాపు 8 వేల మంది యువత రిజిస్ట్రేషన్ చేసుకుందని, దాదాపు 5 వేల మందికి 80 కంపెనీ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని అన్నారు.యువతకు వచ్చిన అవకాశాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలని, జాబ్ మేళా లో వచ్చిన ఉద్యోగాల్లో ఎటువంటి సమస్య వచ్చినా అవసరమైన సహకారం జిల్లా యంత్రాంగం నుంచి అందిస్తామని అన్నారు. మెగా జాబ్ మేళా నిర్వహణలో సహకరించిన డిప్యూటీ సీఎం కు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇంటర్వ్యూలో ఎంపికయిన యువతకు వివిధ కంపెనీల ఆఫర్ లెటర్ లను డిప్యూటీ సీఎం అందజేశారు.ఈ మెగా ఉద్యోగ మేళాలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సింగరేణి సిఎండి బలరాం, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, సింగరేణి జనరల్ మేనేజర్ శాలోమ్ రాజు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# టేసా ఆధ్వర్యంలో ఘనంగా వడ్రంగి దినోత్సవం..







**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–**

పట్టణపరిధిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్పెంటర్ దినోత్సవాన్ని టెసా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టెసా సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ వై జనార్దన్ రెడ్డి జిల్లాలో ఉన్నటువంటి కార్పెంటర్స్ కు వృత్తి నైపుణ్యతను పెంచేందుకు కావలసిన శిక్షణ, సలహాలు సూచనలు ను టెసా సంస్థ ద్వారా అందించనున్నట్లు తెలిపారు.టెసా సంస్థ ద్వారా "టెసా సలాం" అనే కార్యక్రమాన్ని కార్పెంటర్స్ కు అంకితం చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రతినెల వివిధ ప్రాంతాల్లో ఇలాంటి కార్పెంటర్ సమావేశాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. టెసా సలాం అనే నినాదంతో కార్పెంటర్లను గౌరవించేందుకు సంస్థ ఈ కార్యక్రమం చేపట్టిందని వివరించారు. అనంతరం కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ యాక్షన్ టెసా, భారతదేశ నెం.1 ప్యానెల్ పరిశ్రమ సంస్థ "టెసా సలాం " అనే నినాదాన్ని కార్పెంటర్స్ కి అంకితం చేయాలని,ఈ కార్యక్రమానికి కొనసాగింపుగా ప్రతి నెల కార్పెంటర్స్ సమావేశాలని నిర్వహించాలని సంస్థ నిర్ణయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాక్షన్ టెసా కంపెనీ అధికారిక పంపిణీదారు రాజేశ్వర్ ఎంటర్ ప్రైజస్ మేనేజింగ్ డైరెక్టర్ గణేష్ చౌదరి,కార్పెంటర్ సమాజంలోని ప్రముఖులు, సంస్థ ఏరియా సేల్స్ మేనేజర్ దేవులపల్లి నాగార్జున రెడ్డి పాల్గొన్నారు.యాక్షన్ తేస మేనేజింగ్ డైరెక్టర్, అజయ్ అగర్వాల్ కార్పెంటర్స్ పట్ల తన ప్రగాఢమైన అభిమానాన్ని వ్యక్తం చేస్తూ "ఈ వార్షిక కార్యక్రమం తో మా చిరకాల స్వప్నం నిజమైందని వీడియో సందేశం ద్వారా వెల్లడించారు. ఇంజనీరింగ్ చెక్క పరిశ్రమకు వడ్రంగులు వెన్నెముక అని, వారి నైపుణ్యాలు, సృజనాత్మకతను గొప్ప స్థాయిలో జరుపుకోవాలని ఆయన నొక్కి చెప్పారు.కార్పెంటర్స్ దినోత్సవాన్ని మరింత అర్థవంతంగా నిర్వహించేందుకు కొత్త మార్గాలను అన్వేషిస్తున్నానని, భవిష్యత్ సంవత్సరాల్లో వేడుకలను మరింత విస్తృతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం ఈవెంట్ ప్రాముఖ్యతను జోడిస్తూ, యాక్షన్ టెసా తన సరికొత్త నివాళి, 'టెసా సలామ్' పేరుతో ఒక వీడియోను విడుదల చేసారు. ఈ కృతజ్ఞతా సందేశం దేశవ్యాప్తంగా ఉన్న వడ్రంగులకు చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం లక్కీ డీప్ ద్వారా పదిమంది కార్పెంటర్లకు బహుమతులు అందించడమే కాకుండా పలువురికి సన్మానం కార్యక్రమం నిర్వహించి, విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్పెంటర్లు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ఆశయ సాధనకు కృషి చేద్దాం

**–యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్**

**–వైట్ టీ షర్ట్ శిక్షణ శిబిరంలో పాల్గొన్న భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్**



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–**

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కీసర బాలవికాస కేంద్రంలో నిర్వహిస్తున్న వైట్ టీ షర్ట్ 3రోజుల శిక్షణ శిబిరం ముగిసింది. ముగింపు రోజు ముఖ్య అతిథులుగా పాల్గొన్న యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ యువజన కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతు రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైట్ టీ షర్ట్ ఉద్యమం చాలా గొప్పదని, వైట్ టీ షర్ట్ ఐదు మార్గదర్శక సూత్రాలకు చిహ్నం అన్నారు. కరుణ, ఐక్యత, అహింస, సమానత్వం, అందరికీ పురోగతిని ప్రతిభింబిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి యువజన కాంగ్రెస్ వెన్నెముక లాంటిదని దేశవ్యాప్తంగా పార్టీ అభివృద్ధికి ఇది తోడ్పాటునిస్తుందన్నారు.రాహుల్ గాంధీ ఆలోచన విధానాలను, కాంగ్రెస్ పార్టీ విధివిధానాలను యువజన కాంగ్రెస్ నాయకులు మరింత ముందుకు తీసుకెళ్లి దేశంలో బీజేపీ నియంత పాలనకు చరమగీతం పాడాలని సూచించారు. దేశం కోసం నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ఎన్నో త్యాగాలు చేశారని వారి వారసుడిగా రాహుల్ గాంధీ దేశ ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నారని, ఆయన్ని ఆదర్శంగా తీసుకుని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువజన కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలన్నారు. సోషల్ మీడియాలో యువత ముందు ఉండాలని కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం శిక్షణ శిబిరంలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్ లను అందించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ బృందం పాల్గొన్నారు.

# గ్రామపాలన అధికారుల (GPO) నియామక పరీక్ష కేంద్రం వద్ద సెక్షన్ 163 BNSS అమలు: పోలీస్ కమిషనర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం నగరంలోని స్వర్ణ భరత ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో మే 25న (ఆదివారం) గ్రామపాలన అధికారుల GPO) నియామక పరీక్షలో భాగంగా అర్హత కలిగిన మాజీ–VRO / VRA లను నియమించటానికి సంబంధించి నిర్వహించే పరిక్షల సందర్భంగా ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 2:30 వరకు సెక్షన్ 163 %BNSS% యాక్ట్ –2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రానికి 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# చీమలపాటి రాధమ్మ పార్థివ దేహానికి కాంగ్రెస్ నాయకుల నివాళి

**–కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా నేత వెంకటరెడ్డి**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)–**

మండలపరిధిలోని కాకర్ల గ్రామానికి చెందిన సొసైటీ చైర్మన్ చీమలపాటి భిక్షం సతీమణి రాధమ్మ రోడ్డు ప్రమాదంలో మరణిం చారు. సమాచారం తెలిసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి కాకర్ల లోని చీమలపాటి బిక్షం నివాసానికి వెళ్లి రాధమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు దుద్దుకూరి మధుసూదన్ రావు,పొన్నెకంటి సతీష్ కుమార్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొండపాటి శ్రీనివాస్(వాసు)బానోతు విజయ బాయి, వేల్పుల నరసింహారావు, మాజీ ఎంపీపీ లాలు నాయక్, చౌడం నరసింహారావు, అల్లాడి లింగారావు, ముత్తినేని గోపి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# 2025 పాలిసెట్ ఫలితాలలో త్రివేణి విద్యార్థులకు స్టేట్ ర్యాంకులు




**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

శనివారం విడుదలైన తెలంగాణ పాలీసెట్ ఫలితాల్లో ఖమ్మం నగరానికి చెందిన త్రివేణి పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ విజయకేతనం ఎగురవేశారు. వీరిలో సరయు 120మార్కులకు గాను 109 మార్కులతో రాష్ట్రస్థాయి187వ ర్యాంక్, ప్రణవి 106 మార్కులతో 339వ ర్యాంక్, వెంకట వర్షిత్ 107 మార్కులతో 481 ర్యాంక్, చరిత 103 మార్కులతో 529 ర్యాంక్ శాహిస్త 99 మార్కులతో 1340 ర్యాంకు మాన్షిత 94.5 మార్కులతో 1357 ర్యాంకు హమ్సికా 91 మార్కులతో 1823 వ ర్యాంకు సాధించారు. ఈ ఫలితాలలో 100 పైన మార్కులు సాధించిన విద్యార్థుల నలుగురు 90 పైన మార్కులు సాధించిన విద్యార్థులు 8 మంది 5000 లోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులు 11 మంది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు అన్ని పోటీ పరీక్షల్లో అత్యున్నత ఫలితాలను సాధించగలిగెలా తీర్చిదిద్దుతామని తెలిపారు. అదేవిధంగా పాలిసెట్ లో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు స్వీట్స్ తినిపించి పుష్ప గుచ్ఛం ఇచ్చి సత్కరించారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విజేతలను అభినందించారు.

# స్టేట్ 268 ర్యాంక్ సాధించిన అరుణోదయ స్కూల్ విద్యార్థిని

**– యర్రనూక శ్వేత చంద్ర**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ ....**

పాలిసెట్ లో వియ్యం బంజర్ అరుణోదయ మెరిట్ స్కూల్ విద్యార్థిని యర్రనూక శ్వేత చంద్ర స్టేట్ ర్యాంక్ సాధించింది. పెనుబల్లి మండలం పాత కుప్పెనకుంట్ల గ్రామం జానకి పురానికి చెందిన శ్వేత చంద్ర అరుణోదయ మెరిట్స్ స్కూల్లో పదవ తరగతి వరకు చదివి అక్కడే పాలిసెట్ కి ప్రిపేర్ అయింది. 2024–25 సంవత్సరం పాలిసెట్ లో 268 స్టేట్ ర్యాంక్, మండల ఫస్ట్ ర్యాంక్ సాధించి ప్రతిభ కనబరిచింది. ఈ సందర్భంగా అరుణోదయ మెరిట్ స్కూల్ డైరెక్టర్ శంకర్, ప్రిన్సిపల్, అధ్యాపక సిబ్బంది శ్వేత చంద్రకు అభినందనలు తెలియజేసారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగయువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### -డిప్యూటీసీఎంమల్లుభట్టి విక్రమార్క

వైరాసూర్యమేజర్ న్యూస్:

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 80 ప్రైవేట్ కంపెనీలసహకారంతో 5 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలుకల్పించాలనే లక్ష్యంతో వైరా ఎమ్మెల్యే మాలోత్‌రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళాను రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రం చీకటిమయం అవుతుందని ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఆయన గుర్తు చేశారు.గడిచిన 10 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క విద్యుత్ ప్రాజెక్టు కూడా నిర్మించలేదనిస్పష్టం చేశారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో థర్మల్ విద్యుత్,విండ్ పవర్, సోలార్ పవర్, పంపు స్టోరేజ్ పవర్,హైడల్ పవర్ ప్రాజెక్టులపై దృష్టి సారించామని చెప్పారు. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో హైడల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేసి అక్కడ ఉత్పత్తి చేసిన విద్యుత్తును మన రాష్ట్రానికి తెచ్చుకునేందుకు ఎంవో యూలు కుదుర్చుకున్నామని వివరించారు. అంతేకాకుండారాజస్థాన్ రాష్ట్రంలోని ఎడారుల్లో సోలార్ విద్యుత్‌ప్రాజెక్టులు నిర్మించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంఎంఓయూలు చేసుకుందని పేర్కొన్నారు. విద్యుత్ విష యంలో అంది వచ్చిన ప్రతి అవకాశాన్నివినియోగించుకొని తెలంగాణ రాష్ట్రంలో సర్ ప్లస్ పవర్ ను అందిస్తున్నామని చెప్పారు. గడిచిన 10 ఏళ్లలో రాష్ట్రానికి ఏమీ చేయకుండా ప్రభుత్వ ఆదాయాన్ని బీఆర్ఎస్ నాయకులు లూటీ చేశారని విమర్శించారు.ఫామ్ హౌస్ లో పడుకున్న నాయకులు ఈరోజు బయటకు వచ్చి ప్రజలకు అన్యాయం జరుగుతు ందని మొసలి కన్నీరు కారుస్తున్నారని కేసీఆర్ ను పరోక్షంగా విమర్శిం చారు.బీఆర్ఎస్ నాయకులు ఆదాయాన్ని దోపిడీ చేస్తే న్యాయమా రాష్ట్ర సంపదను కాంగ్రెస్ ప్రజలకు పంచితే అన్యాయమా అంటూ ప్రజలను ప్రశ్నించారు.రాష్ట్రంలో ప్రతి రూపాయిని పోగేసి ప్రజలకు పంచుతామని పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యం లో ప్రతి నిరుద్యోగ యువకుడికి ఉద్యోగ అవకాశాలు స్వయంఉపాధి అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈ జాబ్ మేళాలో వచ్చిన ప్రతి అవకాశాన్ని నిరుద్యోగులు అందిపుచ్చుకోవాలని సూచించారు. నేడు వచ్చిన చిన్న అవకాశం నుంచి ప్రతి మెట్టు ఎదిగి పెద్ద అవకాశాలకు మార్గం సుగుమం చేసుకోవాలన్నారు. నిరుద్యోగులు ప్రతి అవకాశాన్ని బాధ్యతగా భావించి ముందుకు సాగాలన్నారు. ప్రతిరోజు, ప్రతి నిమిషం విలువైనదిగా నిరుద్యో గులు గుర్తించాలన్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్






విజ్ఞప్తితో సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వివరించారు.దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ షాపుల ద్వారా సుమారు 90 లక్షల కుటుంబాల పేదలకు సన్నబియ్యం ను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం మెగా జాబ్ మేళాలో ఉద్యోగం సాధించిన నిరుద్యోగులకు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అపాయింట్మెంట్ లెటర్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పోట్ల నాగేశ్వరరావు, సింగరేణి సిఎండి బలరాం నాయక్, కాంగ్రెస్ నాయకులు బొర్రా రాజశేఖర్, శీలం వెంకట నర్సిరెడ్డి ,నూతి సత్యనారాయణ, ఏదునూరి సీతారాములు , సూతకాని జైపాల్ , కట్ల రంగారావు, కట్ల సంతోష్, పమ్మి అశోక్, మల్లు రామకృష్ణ, మేడ ధర్మారావు , స్వర్ణ నరేందర్, వడ్డే నారాయణ, సూరంపల్లి రామారావు, కోసూరు శీను , దొబ్బల సౌజన్య , నంబూరి కనకదుర్గ,ధర్నా రాశేఖర్, కొప్పురావూరి శబరి నాథ్ , మండల నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

---

# కేరళ రాష్ట్రంలో తరహా ప్రజాపంపిణి తీసుకరావాలి ..

### -లబ్ధిదారుల ఎంపిక గ్రామసభలో జరపాలి..

### -తెలంగాణ రాష్ట్రంలో ఉపాధీ హామీ రక్షణకు పోరాటం తప్పదు- వ్యకాస

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి మే 24) తెలంగాణ రాష్ట్రంలో నిరు పేదలకు నిత్యావసర వస్తువులను అందించటానికి కేరళ తరహా ప్రజాపంపిణీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. కారేపల్లిలో నిర్వహిస్తున్న ఉపాధీ పనులను వ్యకాస బృందం శనివారం పరిశీలించింది.ఈ సందర్భంగా కూలీలను ఉద్దేశించి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. బహిరంగ మార్కెట్ దోపిడి నుండి రక్షించి పేదలకు నిత్యావసర వస్తువులు అందించటానికి కోసం ప్రారంభించిన చౌక దూకాణాలను పాలకులు బియ్యం పంపిణికే పరిమితం చేశారని విమర్శించారు.పేదల కోసం పెట్టిన పథకాలకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిధుల కోతలు తప్ప పెంచిన దాఖలాలు లేవన్నారు.ఉపాధీ హామీ పథకానికి బడ్జెట్‌లో నిధుల కేటాయింపు తగ్గించారన్నారు.ఉపాధీ పనులను పేదలకు దూరం చేయటానికి పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించకుండా, కొలతలు, పోటో దింపు పద్దతి ని తీసుకవచ్చారన్నారు .200 రోజుల పని దినాలు కల్పించాలని,కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలీ రూ. 600 చెల్లించాలని, వసతులు, పనిముట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పనులు కల్పించే ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు.రాష్ట్ర



ప్రభుత్వ పథకాల ఎంపికను పారదర్శకంగా గ్రామసభలో చేయాలన్నారు .లబ్దిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం ఉంటే ప్రభుత్వానికే చెడ్డ పేరువస్తుందన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పక్రియ వేగవంతం చేయటంతో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధీ హామీ రక్షణ, ప్రజా సమస్యలపై ఈనెల 30 ఖమ్మం కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాకు తరలిరావాల నికోరారు. ఈకార్యక్రమంలో అన్నారపు కలప్ప, అగోల్ల హరి,ఇమ్మడి వెంకటేశ్వర్లు, దిండు సీతారాములు,అదెర్ల ఏలియాబాయి, శ్రీరాములు ,వేణు,నాగరాజు,సుశీల, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

---

# కష్టం రుణం తీర్చుకుంటది

### -మీ ప్రేమాభిమానం ఎప్పటికీ మర్చిపోను

### -ఆర్టీఐ కమీషనర్ పివి శ్రీనివాస్

ఖమ్మం (సూర్య బ్యూరో):

విద్యార్థి దశ నుండి అనేక ప్రగతిశీల ఉద్యమాలు, జీవితంలో ఆటుపోట్లు, తెలంగాణ ఉద్యమంలో ఒక జర్నలిస్టుగా పడ్డ కష్టం నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చింది. కష్టం ఎప్పటికైనా రుణం తీర్చుకుంటదని సమాచార హక్కు చట్టం కమిషనర్ పివి శ్రీనివాస్ తన జీవిత ఆటుపోటులను గుర్తు తెచ్చుకుని భావోద్వేగంతో ప్రసంగించారు. ఖమ్మం నగరంలోని ఐఎంఎ హాల్లో సమాచార హక్కు చట్టం కమీషనర్ గా నియమితులైన, సీనియర్ జర్నలిస్ట్ పివి శ్రీనివాస్ సన్మాన కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని పివి మిత్ర బృందం ఆధ్వర్యంలో నిర్వాహకులుగా డాక్టర్ జివి, బిచ్చాల తిరుమలరావు, ఆకుతోట ఆదినారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్ర బృందం ఏర్పాటుచేసిన అభినందన సభలో పివి శ్రీనివాస్ మాట్లాడుతూ.. నేను జీవితంలో పడ్డ కష్టానికి నాకు వచ్చిన ఈ పదవితో స్నేహితుల సన్మానం గర్వకారణం. అందులో ముఖ్యులు సూకల నరేష్ రెడ్డి, మా అమ్మ గారు, అదేవిధంగా బుడాన్ బేగ్ ను గుర్తు చేసుకొని భావోద్వేగానికి గురై కంటనీరు పెట్టారు. కొంతమంది మనల్ని ఉపయోగించుకుంటారు విస్మరిస్తారు దాని గురించి వర్రీ కావాల్సిన అవసరం లేదన్నారు. కష్టపడ్డ వారికి ఫలితం ఉంటుందన్నారు. ఖమ్మం ఆడబిడ్డని అంటూ ప్రతి ఒక్కరిని పేరుతో పలకరించడంతో పాటు 'ఆ చల్లని సముద్ర గర్భం' పాట పాడి తన ఉద్యమ రూపాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా పరకాల విజయ్ పివి శ్రీనివాస్ పై పాడిన పాట స్నేహితులందరినీ సంతోషపరిచింది. అదేవిధంగా పమ్మి రవి కళాకారుల బృందం తెలంగాణ పాటలతో ఉర్రూతలూగించారు. పీవీ శ్రీనివాస్ మిత్రులు, అభిమానులు, ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని శాలువాలు, పూలమాలతో పీవీ శ్రీనివాస్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా కార్యదర్శి చిర్రా రవి, టీ న్యూస్ బ్యూరో వెన్నెబోయిన సాంబశివరావు, టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షకార్యదర్శులు వనం వెంకటేశ్వరావు, ఏనుగు వెంకటేశ్వరావు, కవితా విద్యా సంస్థల అధినేత ఉషాకిరణ్, ప్రకృతి వైద్యులు కెవై రామచంద్రరావు, ఐఎంఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, టీఎన్జీవోస్ జిల్లా నాయకులు జైపాల్, కూరపాటి రంగరాజు, కె దిలీప్, యర్రమల్ల శ్రీను, నందగిరి శ్రీను, సాగర్, ఐఎంఎ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నారాయణరావు, పౌరహక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విప్లవ్ కుమార్, వర్తక సంఘం జిల్లా నాయకులు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, రైతుసంఘం నాయకులు నల్లమల వెంకటేశ్వరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షకార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, మందుల ఉపేందర్, చక్రవర్తి, జగదీష్, ఐజేయు నాయకులు వేణు, భూపాల్, చెరుకుపల్లి శ్రీనివాస్, ఆకుల గాంధి, పారా నాగేశ్వరావు, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా ఉపాధ్యక్షులు నరేందర్, రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పమ్మి రవి, ప్రముఖ గాయకులు ఎస్.పాల్, పరకాల అజయ్, విజయ్, పుల్లారావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

---

# నూతన వధూవరులను ఆశీర్వదించిన:- మాజీ ఎమ్మెల్యే గుమ్మడి

వైరాసూర్యమేజర్ న్యూస్:



నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య వైరా మండలం తాటిపూడి గ్రామానికి చెందిన ప్రగశీల యువజన సంఘం నాయకులు ఆవుల వీరబాబు, సింధు ల వివాహం శనివారం ఉదయం తాటిపూడిలో నిర్వహించడం, ఈ వివాహ నికి ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య హాజరై నూతన వధు వరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ, పురు షహంకార భావ జాలం నుండి బయటపడి, సమాన హక్కులతో కుటుం బాన్ని నడపాలని ఆయన అన్నారు.ఒకరినొకరు గౌరవిస్తూ, సమాజంలో మంచిని పెంపొందించేందుకు పాటుపడాలని ఆయన కోరారు.ఈ వివాహానికి హాజరైన ప్రముఖ ల్లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్, సి వై పుల్లయ్య, మాజీ సర్పంచ్ బట్ట భద్రయ్య ఎంపీటీసీ అల్లిక కాటంరాజు,పి ఓ డబ్ల్యు నాయకులు టీ ఝాన్సీ,ఆవుల మంగతాయి ఎలదండి బాబు, దర్గయ్య, గ్రామ పెద్దలు యువకులు పిడిఎస్యు, పి వై ఎల్ నాయకులు.

## జాబ్ మేళాలో మంచినీరు అందించిన లయన్స్ క్లబ్బులు



వైరాసూర్యమేజర్ న్యూస్::-

వైరా జూనియర్ కళాశాలలో స్థానిక శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ వైరా సంయుక్త ఆధ్వర్యంలో జాబ్ మేళాకు వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు అధికారులకు మంచినీటి బాటిల్స్ మంచినీటిని అందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ 5వేలకు మందికి సరిపోను మంచినీరు అందించడం మంచి సేవా కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్బులను కొనియాడారు అనంతరం ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ క్లబ్బుల సభ్యులు మంచినీటి కోసం ఏర్పాటు చేసిన శిబిరాన్ని ప్రారంభించి బాటిల్స్ ను జాబ్ మేళాకు వచ్చిన వారికి అందించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రాష్ట్ర హస్త కళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ వైరా సొసైటీ అధ్యక్షులు బోర్రా రాజశేఖర్ వైరా మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ ఎలెక్ట్ చింతోజు నాగేశ్వరరావు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ కోశాధికారి ఉయ్యూరు రామకృష్ణ క్లబ్ సెక్రెటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ గ్రేట్ విజన్ క్లబ్ సభ్యులు గంగవరపు కిషన్ వైరా క్లబ్ సభ్యులు చెరుకూరు శ్రీనివాసరావు ఏపూరి రాజారావు గజ్జల కృష్ణమూర్తి పులి కృష్ణార్జునరావ్ గద్వాల రవీందర్ తదితరులు మంచినీటిని అందించారు.

## ట్రేడ్ లైసెన్సులు పకడ్బందీగా నిర్వహించాలి

సూర్య ప్రతినిధి ఖమ్మం





ఖమ్మం నగరపాలక అసిస్టెంట్ కమిషనర్ మహమ్మద్ షఫీ ఉల్లా సానిటరీ ఇన్స్పెక్టర్స్ సానిటరీ సూపర్వైజర్, బిల్ కలెక్టర్ వార్డ్ ఆఫీసర్లతో స్థానిక నగరపాలక కార్యాలయంలో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు ప్రతి డివిజన్ పరిధిలోని షాపుల విషయంలో ట్రేడ్ లైసెన్స్ ఉన్నవారిని, లేనివారిని గుర్తించే విధంగా వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు విభాగాల వారీగా సమాచారం సేకరించాలని అన్నారు. సేకరించిన సమాచారాన్ని సంబంధిత సానిటరీ ఇన్స్పెక్టర్కు తెలియజేయాలి అన్నారు.ట్రేడ్ లైసెన్స్ లేని వారికీ త్వరితగతిన లైసెన్స్ మంజూరు చేయడం కోసం చర్యలు తీసుకోవాలని, దీనికి సానిటరీ ఇన్స్పెక్టర్లు ప్రత్యేక బాధ్యత వహించాలని సూచించబడింది. గత కొన్ని సంవత్సరాలుగా వ్యాపారం నిర్వహిస్తున్న వ్యాపారులకు గత మూడు సంవత్సరాలకు సంబంధించిన ట్రేడ్ లైసెన్సులు తీసుకోవాల్సిన అవసరం ఉందని వివరించబడింది.అలాగే, సమావేశంలో 100 రోజుల యాక్షన్ ప్లాన్ గురించి చర్చించబడింది. ఇది జూన్ 2వ తేదీ నుండి ప్రారంభమవుతుంది. ఈ క్రమంలో ప్రతి డివిజన్లో అన్ని డ్రైన్స్ శుభ్రం చేయాలని, చ రోడ్ల పక్కన ఉన్న గుబురుల తడి వ్యర్థాల తొలగింపు, ఓపెన్ ప్లాట్ల శుభ్రపరచడం, నీరు నిలిచే ప్రదేశాల గుర్తింపు, వర్షాకాలంలో ప్రమాదానికి గురయ్యే చెట్లు పాత భవనాల గుర్తింపు వంటి అంశాలపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంతేగాక, సానిటరీ వర్కర్ల ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడం, ఐజిని కార్యకలాపాల నిర్వహణకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలనే అంశాలపై చర్చించారు

# అభివృద్ధికి ఆమడ దూరంలో వైరా మున్సిపాలిటీ

-ఉపాధి పనులు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రజలు .

-వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి.

-సీతారామ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి.

-ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు సిపిఐ(ఎం) వినతి.

-వైరా మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి పెడతాను.

-ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హామీ.



వైరాసూర్యమేజర్ న్యూస్::-

వైరా మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి పెడతామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. సిపిఐ (ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం బృందం శనివారం వైరాలో జరిగిన జాబ్ మేళాలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి వైరా నియోజకవర్గ కేంద్రంలోని మౌలికమైన సమస్యలు పరిష్కారానికి నిధులు కేటాయించాలని, ఏన్కూర్ మండలంలో సీతారామ ప్రాజెక్టు లింకు కెనాల్ కింద భూములు కోల్పోయిన రైతులకు పెండింగులో ఉన్న నష్టపరిహారం డబ్బులు విడుదల చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ 2018 ఆగస్టు 2న సోమవారం మేజర్ గ్రామ పంచాయతీలో ఐదు గ్రామాలను విలీనం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైరా మున్సిపాలిటీని ఏర్పాటు చేసి నేటికీ ఆరు సంవత్సరాల తొమ్మిది నెలల 22 రోజులు కావస్తుందని, నాటి నుండి నేటి వరకు వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నదని, మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత ఉపాధి పనులు లేక గ్రామీణ ప్రజలు ఉపాధిని కోల్పోయారని, ఇంటర్నల్ రోడ్లు, డ్రైనేజీలు లేక వర్షాకాలంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, కావున వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేసి సమస్యలను పరిష్కరించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కోరారు. అదేవిధంగా మధిర రోడ్డులో ఇందిరమ్మ కాలనీకి కరకట్ట నిర్మాణం చేపట్టాలని, మున్సిపాలిటీ పరిధిలో మిడిల్ కరెంట్ పోల్స్ వేయాలని, హనుమాన్ బజార్, బీసీ కాలనీ స్మశాన వాటిక రోడ్డు ఏర్పాటు చేయాలని, పల్లిపాడు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద శాశ్వత డ్రైనేజీ నిర్మాణం చేయాలని, వైరా రింగ్ రోడ్డు నుండి కొత్తగూడెం రోడ్డు ఐ.బి కాల్వ వరకు ఇరుప్రక్కలా డ్రైనేజీ నిర్మించాలని, వైరా రింగ్ రోడ్డు నుండి మధిర రోడ్డుకు ఐ.బి కాల్వ వరకు ఇరుప్రక్కలా డ్రైనేజీ నిర్మాణం ఏర్పాటు చేయాలని, దళితులు ఎక్కువగా ఉన్న వైరా నియోజకవర్గ కేంద్రంలో కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని, అసంపూర్తిగా ఉన్న షాదీఖానా, గిరిజన భవనంలను నిర్మించాలని, అసంపూర్తిగా ఉన్న వెజ్ మార్కెట్ పనులు ప్రారంభించాలని వైరా నియోజకవర్గ కేంద్రంలోని పలు రకాల సమస్యలను ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు వివరించారు. ప్రత్యేక నిధులను మంజూరు చేసి సమస్యలను పరిష్కరించాలని, ప్రారంభించిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడతానని, ముఖ్యమంత్రితో మాట్లాడి ప్రత్యేకంగా అదనపు నిధులు మంజూరు చేపించి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని, సీతారామ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా డివిజన్ కమిటీ సభ్యురాలు మచ్చా మణి, సీనియర్ నాయకులు పారుపల్లి కృష్ణారావు, వైరా పట్టణ కమిటీ సభ్యులు కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహన్ రావు రైతులు బాణోత్ రవి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి...

-సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్

-గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన సిసిఎల్ఏ




ఖమ్మం (సూర్య బ్యూరో):

గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్, హైదరాబాద్ నుంచి గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, మే 25న ఆదివారం నాడు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, జిల్లాలో నోడల్ అధికారి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ఉదయం 8.00 గంటల వరకు జవాబు పత్రాలను, ఉదయం 9.20 గంటల వరకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సరిగ్గా సీల్ చేసి జేఎన్టియూహెచ్ కు అందించాలని, ఉపయోగించని జవాబు పత్రాలను కూడా తప్పనిసరిగా పరీక్ష కేంద్రాల నుంచి సేకరించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీటింగ్ అరేంజ్మెంట్స్ పక్కాగా ఉండాలని, అభ్యర్థులకు అవసరమైన త్రాగు నీరు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పించాలని అన్నారు .పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మేర ఇన్విజిలేటర్ నియమించాలని, అభ్యర్థులు ఏ విధమైన ఎలక్ట్రానిక్ పరికరాలు వాచీలు తీసుకురావద్దని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్ల తో మెడికల్ టీం ఏర్పాటు చేయాలని, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల రూట్ లలో బస్సు నడపాలని అన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టూ పక్కల జిరాక్స్ షాపులు మూసి వేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు.జూన్ 3 నుండి అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని, ప్రజల నుండి భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించాలని సిసిఎల్ఏ అన్నారు. ప్రతి మండలంలో రెండు బృందాలను ఏర్పాటు చేయాలని, ఒక బృందానికి తహసీల్దార్, మరో బృందానికి నాయబ్ తహశీల్దార్లు నేతృత్వం వహిస్తారన్నారు. పైలట్ ప్రాజెక్ట్ క్రింద ప్రతి జిల్లాలో ఇప్పటికే ఒక్కో మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో 253 మంది గ్రామ పాలన అధికారుల పరీక్షకు హాజరవనున్నట్లు, ఎస్బిఐటి లో పరీక్షా కేంద్రం ఏర్పాటుచేసి, అన్ని సౌకర్యాల కల్పన చేసినట్లు తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారిణి ని నోడల్ అధికారిగా నియమించామన్నారు. పరీక్ష సజావుగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టినట్లు అదనపు కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, ఏవో అరుణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పల్లెను అభివృద్ధి చేయడమే ఏకైక లక్ష్యం

-రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..
-సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లలా సాగుతున్న ప్రజా ప్రభుత్వ పాలన..
-నిర్ణీత గడువులోపు గ్రామాలలో అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి
-కూసుమంచి మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి





కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....

ప్రతి పల్లెను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ఆ లక్ష్యంతోనే పనిచేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సంక్షేమం, అభివృద్ధి జోడెడ్ల ప్రజా ప్రభుత్వ పాలన సాగుతోందని పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి మండలాల్లోని పోచారం, జీళ్ళచెరువు గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మండలంలోని చిన్న పోచారం నుండి కిష్టాపురం తాళ్ళచెరువు జెడ్పి రోడ్డు వరకు రూ.280 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేశారు. జీళ్ళచెరువు గ్రామంలో సూర్యాపేట- అశ్వరావుపేట రోడ్డు నందు రూ.50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామం, మండలంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే, అభివృద్ధి పనులు సైతం చేపట్టామని, పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి లకు ప్రాధాన్యత నిస్తూ పాలన సాగిస్తుందని అన్నారు. ప్రభుత్వం రేషన్ కార్డు ద్వారా నిరుపేదలకు ఉగాది నుండి సన్న బియ్యం సరఫరా చేస్తుందని, ఇందిరమ్మ కమిటి అందించిన జాబితా ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను మొదటి విడతలో నిరుపేదలకు అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎక్కడా చిన్న పొరపాటు జరగడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పథకం క్రింద యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చామని, యాసంగి సీజన్ లో కూడా రైతులకు బోనస్ చెల్లిస్తామని అన్నారు. రైతులకు ఉన్న భూ సమస్యలను అధికారులు నేరుగా గ్రామాలకు వచ్చి పరిష్కరించే దిశగా భూ భారతి చట్టం ద్వారా చర్యలు తీసుకున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ క్రింద పేద కుటుంబానికి కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం అందించేందుకు పరిమితిని 10 లక్షలకు పెంచామని అన్నారు. పేదల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, గ్రామీణ నిరుపేదలకు ఇచ్చిన భరోసా ప్రకారం చిత్తశుద్ధితో పనిచేస్తామని, ఇచ్చిన ప్రతి మాటను పేదవానికి చేర్చడానికి చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి అన్నారు. మంత్రి తన పర్యటనలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఏడిఏ సరిత, కూసుమంచి మండల ఇంచార్జ్ తహశీల్దార్ కరుణశ్రీ, ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.

# ఘనంగా తోటమళ్ల సుకుమార్ పుట్టినరోజు వేడుకలు






ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-

తోటమళ్ల సుకుమార్ జన్మదిన వేడుకలను గోకినేపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. తోటమళ్ల రమేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. శుక్రవారం అర్ధ రాత్రి వేడుకల ఘనంగా సాగాయి. గ్రామ ప్రజలు సుకుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సుకుమార్ జన్మదినం సందర్భంగా గోకినేపల్లి గ్రామంలో, గ్రామస్తులకు ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ జిలానిమియా, షేక్ నాగుల్ మీరా, కె. రామకోటయ్య, యు. మణి, తోటమల్ల వంశీ, కొప్పుల వెంకన్న, తోటమల్ల నాగరాజు, యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# దశ దిన కర్మలో పాల్గొన్న బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు



కల్లూరు సూర్య రూరల్ న్యూస్ మే 24 :

మండల పరిధి ముచ్చవరం గ్రామానికి చెందిన సొసైటీ ఉపాధ్యక్షులు రామిశెట్టి కొండలరావు సోదరుడు రామశెట్టి కృష్ణయ్య ఇటీవల మృతి చెందిన విషయము పాఠకులకు విదితమే అందులో భాగంగా శనివారం ముచ్చవరం గ్రామంలో వారి నివాస గృహం నందు జరిగిన దశ దిన కర్మకు మండల బి ఆర్ ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు ప్రముఖ ప్రతాప్ ల్యాబ్ అధినేత పెడకంటి రామకృష్ణ మాజీ జడ్ పీ టీ సీ సభ్యులు మేకల కృష్ణ, మండల సోషల్ మీడియా అధ్యక్షులు సిహెచ్ కిరణ్ కుమార్, కళ్యాణ కిషోర్, మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సైనిక్ ఫలితాల్లో సత్తా చాటిన అజాద్ కోచింగ్ సెంటర్..

-39మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 28మంది క్వాలిఫై..
-200కు పైగా మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులు..
-సంబురాలు చేసుకున్న అజాద్ కోచింగ్ సెంటర్ యాజమాన్యం..





కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారు ప్రకటించిన, ఆల్ ఇండియా సైనిక్ స్కూల్స్ ఫలితాలలో ఆజాద్ కోచింగ్ సెంటర్ ప్రభంజనం సృష్టించింది. ఇటీవల వెలువడిన నవోదయ, ఏకలవ్య ఫలితాలు మరువక ముందే నేడు విడుదల అయిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్స్ ఫలితాలలో మరోసారి విజయ కేతనాన్ని ఎగుర వేసింది.. ఏకంగా 28 ర్యాంకులు కైవసం చేసుకుంది. ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ లాంటి సైనిక్ త్రివిధ దళాలలో సేవలందించడానికి ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో నిర్వహించే సైనిక ప్రవేశ పరీక్షలో కూసుమంచి ఆజాద్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి తమ ప్రతిభ చాటుకున్నారు. సైనిక ప్రవేశ పరీక్ష 300 మార్కులకు గాను 247 మార్కులతో దాడి తరుణ్ కుమార్ రెడ్డి,216 మార్కులతో బజ్జూరి అక్షత్ రెడ్డి, 208 మార్కులతో ఐతగాని కుషాల్, 227 మార్కులతో రాయనబోయిన సహస్ర, 216 మార్కులతో బొడ్డు వినయ శ్రీ అత్యుత్తమ ఫలితాలు సాధించారు. సైనిక్ ప్రవేశ పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆజాద్ సంస్థ కోచింగ్ సెంటర్ ఛైర్మన్ మహమ్మద్ జానీమియా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,1993 లో స్థాపించి ఈ రోజు వరకు ఎందరో విద్యార్థులకు సీట్లు సాధించి పెట్టడం జరిగిందని. ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో మాత్రమే ఇది సుసాధ్యం అయిందని అన్నారు. ఆజాద్ కోచింగ్ సెంటర్ నుండి 39 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 28 మంది క్వాలిఫై అయ్యారన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు పట్టణ ప్రాంత విద్యార్థులతో పోటీపడి జాతీయ స్థాయిలో టాపర్స్ గా నిలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆజాద్ కోచింగ్ సంస్థ డైరెక్టర్ ఆజాద్, కో డైరెక్టర్స్ సబీహా అంజుమ్,సయ్యద్ మియా, డీన్ అజాహరుద్దీన్ మహమ్మద్, ఉపాధ్యాయులు మాధవి, అరుణకుమారి, సమత, శిరీషా, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్‌ల పంపిణి చేసిన ఎంపీ రఘురాంరెడ్డి



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి మే 24)ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి సిఫార్స్‌తో మంజూరైన సింగరేణి మండల లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్‌లను శనివారం అందజేశారు .ఎంపీ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పేరుపల్లికి చెందిన రాయల సుజాత రూ. 52వేలు, కొత్తతండాకుచెందిన అజ్మీర పద్మ రూ.27వేలు, మాధారంకు చెందిన ఎస్‌కె. షహేదబేగం రూ.27 వేలు, జైత్రాంతాండాకు చెందిన భూక్యా జ్యోతి రూ.19వేలు, మేకలతండా బాధితురాలకి రూ.19వేల చెక్‌లను ఎంపీ రఘురాంరెడ్డి చేతుల మీదిగా అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వర్‌రావు, ఎండీ. యాకూబ్ అలీ, దేగల ఉపేందర్, తొగురు శ్రీను పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు భావజాలం విస్తరిస్తోంది

## -ప్రజా పోరాటాలతోనే పార్టీ విస్తరణ సాధ్యం

## -నల్లమల గిరిప్రసాద్ 29వ వర్ధంతి వేడుకల్లో బెజవాడ రవిబాబు



మధిర సూర్య మేజర్ న్యూస్

జాతీయ స్థాయిలో కమ్యూనిస్టు భావజాలం విస్తరిస్తోంది, ఇది పేదవర్గాలు,కార్మికులు, కర్షకుల అభ్యున్నతికి మలిచే భాధ్యతను సీపీఐ స్వీకరిస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి బాబు అన్నారు. శనివారం మండల పరిధితో తొండల గోపవరం గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్లమల గిరిప్రసాద్ 29వ వర్ధంతి వేడుకలను ఆయన స్మారక స్తూపం వద్ద సిపిఐ మధిర మండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా స్మారక స్థూపం వద్ద పార్టీ పతాకాన్ని బెజవాడ రవిబాబు ఆవిష్కరించగా,సిపిఐ జిల్లా నాయకులు ఎంఏ రహీం స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బెజవాడ రవిబాబు మాట్లాడుతూ, నల్లమల గిరి ప్రసాద్ విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై తెలంగాణ సాయుధ పోరాటంలో పనిచేశారు. వామపక్ష వాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్ళుందుకు పట్టువిడవకుండా ఆయన ఎన్నో ప్రయోగాలు చేశారన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను గుర్తించి వాటి పరిస్కారంకోసం ప్రజాపోరాటాలు నిర్మించడం ద్వారానే పార్టీ విస్తరణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు,చెరుకూరి వెంకటేశ్వరరావు,మడుపల్లి లక్ష్మణ్,తలారి రమేష్, అన్నవరపు సత్యనారాయణ,గరిడేపల్లి వెంకటేశ్వర్లు,రాము,గోపి తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

## -ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డికి నాయి బ్రాహ్మణ సేవా సంఘం వినతిపత్రం



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):-

ఖమ్మంలోని ఎం.పీ రామ సహాయం రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయం నందు ఖమ్మం నగరం నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం నాడు ఖమ్మం ఎం.పీ రామ సహాయం రఘురాం రెడ్డి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్ నాయి,గుండ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఇతర రాష్ట్రాలలో నాయి బ్రాహ్మణులు ఎస్సీ జాబితాలో ఉన్నారని దానిని గుర్తించి తెలంగాణ రాష్ట్రంలో కూడా నాయి బ్రాహ్మణులను ఎస్సీ జాబితాలో చేర్చే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలలో నాయి బ్రాహ్మణులకు రావాల్సిన వాటాను మాకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. నాయి బ్రాహ్మణులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అదేవిధంగా నాయి బ్రాహ్మణులను ఆదుకునేందుకు చొరవ తీసుకోవాలని అదేవిధంగా కార్పొరేటర్ సెలూన్న్లు నివారించాలని అదేవిధంగా నాయి బ్రాహ్మణులు నిర్వహిస్తున్న సెలూనులకు ప్రాధాన్యత కల్పించాలని రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా ఎదుగుదలకు తోడ్పడాలని ఈ సందర్భంగా ఎం.పీ ని కోరారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు సంఘ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.,

# అందాల పోటీపై ఇప్పుడెమంటారు...?

## -ప్రశ్నించిన సిపిఐ నారాయణ



ఖమ్మం సూర్య టౌన్ న్యూస్ :

అందాల పోటీల సందర్భంగా మహిళలను కించపరిచారని పోటీల్లో పాల్గొన్న వారు -ఆరోపిస్తుంటే ప్రభుత్వం ఇప్పుడు ఏమి సమాధానంచెబుతుందని సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ ప్రశ్నించారు. హైదరాబాద్ లో మిస్ వరల్డ్ 2025 పోటీలపై కమ్యూనిస్టు పార్టీగా స్పందిస్తూ అందాల పోటీలు మహిళలను కించపరిచేవిగా ఉన్నాయని అన్నందుకు కొందరు అవాక్కులు చేవాక్కులు పేలారని ఇప్పుడు మిస్ -ఇంగ్లాండ్, మిల్లా సన్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ పోటీల్లో పాల్గొనే వారిని వేశ్యల్లా చూస్తున్నారని ఆమె తెలిపిందని నారాయణ అన్నారు. అందాల పోటీల సందర్భంగా ఏర్పాటు చేసిన పార్టీల్లో ఒక టేబులు ఇద్దరు అందగత్తెలను కేటాయించారని ఆ టేబుల్ వద్ద కూర్చున్న అతిథులను అలరించాలని ఇటువంటిది ఎక్కడ లేదన్నారు. -విలువలు లేని చోట తాను ఉండదల్చుకోలేదని ఆమె చెప్పిందని ఇప్పటికైనా అందాల పోటీ గురించి మాట్లాడుతున్న వారు తమ వైఖరి మార్చుకోవాలని నారాయణ అన్నారు. తనపై విమర్శలు చేసి వేటకారంగా మాట్లాడిన వారు ఇప్పుడు ముఖం ఎక్కడ పెట్టుకుంటారని ఆయన ప్రశ్నించారు. అందాల పోటీలు నిర్వహించడమంటే మహిళలను కించపర్చడమేనని ఆయన మరోమారు స్పష్టం చేశారు.

# తెదేపా గ్రామ శాఖ అధ్యక్షుడిగా ధారగాని....



చింతకాని సూర్య మెజర్ న్యూస్:-

తెలుగుదేశం పార్టీ పందిళ్ళపల్లి గ్రామ శాఖ అధ్యక్షునిగా దాం'గని రామారావును ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి రానున్న రోజుల్లో చింతకాని మండలంలోని ప్రతి గ్రామంలో పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు నిరంతరం శ్రమిస్తారని అన్నారు. రామారావు తో పాటు గ్రామ కమిటీ సభ్యులుగా కొండపల్లి కిషోర్ లింగం సత్యనారాయణ లింగం రవికుమార్ ఎడ్ల వీరభద్రం ఓర్సు శంకర్ లింగంబోయిన వెంకటేశ్వర్లు మేకల వెంకటేశ్వర్లు సింగారపు వీరభద్రం లను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

# జానపద కళాకారుడు లింగం ఈదప్ప మృతి....,



చింతకాని సూర్య మేజర్ న్యూస్:-

మండలం పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన పౌరాణిక జానపద కళాకారుడు లింగం ఈదప్ప మరణించారు. మండలంలో జానపద పౌరాణిక రంగంలో గొప్ప పేరు గల కళాకారుడు మృతి చెందడం బాధాకర విషయం అని చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇనుకుల నాగ సూరారెడ్డి అలవాల జనార్ధన్ అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో ప్రదర్శించబడిన పౌరాణిక ప్రదర్శనలలో అర్జునుడి పాత్రలో ప్రేక్షకులను అలరించేవాడని గుర్తు చేసుకున్నారు.

# ఎర్రగడ్డతండా గిరిజన బిడ్డ "ఐఐఎం" కు ఎంపిక



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.....

మండలంలోని ఎర్రగడ్డ తండా గ్రామానికి చెందిన రైతు కుతూరు ఐఐఎం కు ఎంఎ కైంది.. రైతు సమన్వయ సమితి కూసు మంచి మండల మాజీ అధ్యక్షులు బానోతు రామ్ కుమార్ నాయక్- పద్మ కూతురు బానోతు జ్యోస్న(20) ఇటీవలే దేశస్థాయిలో నిర్వహించే ఐఐఎం పరీక్ష ఫలితాలలో ఉన్నత ర్యాంక్ సాధించి పంజాబ్ రాష్ట్రంలోనే అమృత్ సర్ సీటు సాధించడం జరిగింది. ఒక మారుమూల గ్రామంలో మధ్యతరగతి రైతు కుటుంబంలో పుట్టి సీటు సాధించినందుకు గ్రామ ప్రజలు, కాలేజీ యాజమాన్యం హర్షం వ్యక్తం చేస్తున్నారు. పేదరికానికి చదువు అడ్డు కాదని మరోసారి నిరూపించిన బానోతు జోష్ణకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# భవిష్య అకాడమీ లో ఉజ్వల భవిష్యత్తు

## -ఇంటర్మీడియట్ ఎంపీసీ బైపీసీ కోర్సులపై ప్రత్యేక దృష్టి

## -భవిష్య అకాడమీ డైరెక్టర్లు బండి రామిరెడ్డి శ్రీలత



ఖమ్మ, సూర్య (మేజర్ న్యూస్):

భవిష్య ఐఐటి మెడికల్ అకాడమీ లో ఇంటర్మీడియట్ బైపిసి ఎం పీసీ తరగతులు ప్రారంభించామని సంస్థ డైరెక్టర్ బండి రామిరెడ్డి శ్రీలత ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఫస్ట్ ఇయర్ బైపీసీ లో 440 మార్కులకు గాను 436,430, 420, సెకండ్ ఇయర్ బైపిసి లో 1000 మార్కులకు గాను 991, 985, 984, 982, వంటి రాష్ట్రస్థాయి మార్కులను భవిష్య విద్యార్థులు కైవసం చేసుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న పోటీలో ఐఐటి లేదా మెడికల్ సీటు సాధనకు ఖమ్మం నగరంలో లిమిటెడ్ సీట్లు కలిగిన విద్యార్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో సువిశాల వాతావరణం లో ఏసీ క్లాస్ రూమ్స్ లో అత్యున్నత శిక్షణ ఇస్తున్నట్లు వారు తెలిపారు. భవిష్య ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థుల పాలిట ఒక వరంగా మారింద అని సంస్థ నిర్వాహకులు బండి రామిరెడ్డి తెలిపారు. జూన్ 6 2025 నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ లో నీట్ లాంగ్ టర్మ్ తరగతులు ప్రారంభించబడతాయని డైరెక్టర్ బండి శ్రీలత తెలిపారు. బాలికలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో కట్టు జట్టమైన సెక్యూరిటీ కలిగిన బాలికల హాస్టల్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. తక్కువ సీట్లు కలిగిన తమ అకాడమీలో ముందస్తుగా చేరి తమ సీటును రిజర్వు చేసుకోవాలని, భవిష్య అకాడమీలో చేరిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు.

# క్రమశిక్షణ, నిబద్ధతకు మారుపేరు గిరిప్రసాద్



**-ట్రంప్ ముందు మోకారిల్లుతున్న మోడీ**
**-సిద్ధాంతాన్ని చంపేయడం అమిత్ షా తరం కాదు**
**-సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ**
**-మావోయిస్టులు ఈ దేశ పౌరులు కారా**
**-వామపక్ష లౌకిక శక్తుల ఐక్యతే సరైన ప్రత్యామ్నాయం**
**-కూనంనేని**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్:**

క్రమశిక్షణ, నిబద్ధతకు మారుపేరుగా దివంగత సిపిఐ నేత, సాయుధ పోరాట యోధుడు నల్లమల గిరిప్రసాద్ నిలిచారని సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ తెలిపారు. తుదిశ్వాస వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమ నిర్మాణం కోసం పరితపించిన మహెూన్నతుడని ఆయన కొనియాడారు. గిరిప్రసాద్ 29వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం పాత బస్టాండ్ సమీపంలోని గిరిప్రసాద్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రిక్కాబజార్ హైస్కూల్ గ్రౌండ్స్లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో నారాయణ మాట్లాడుతూ గిరిప్రసాద్ ఆశయ సాధన కోసం పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో సంక్లిష్ట పరిస్థితి నెలకొందని మావోయిస్టుల పేరుతో అమాయక గిరిజనుల ప్రాణాలు తీస్తున్నారని ఆరోపించారు.అమిత్ షా ప్రకటించినట్లుగా మావోయిస్టు నిర్మూలన 2026 మార్చి 31 కాదు కదా ఎన్నటికి అది సాధ్యం కాదని నారాయణ తేల్చి చెప్పారు. సిద్ధాంతాన్ని ఆచరిస్తున్న కొంత మందిని హత్య చేయడం సాధ్యమేమో కాని సిద్ధాంతాన్ని చంపేయడం అంత తేలిక కాదని అదే సమయంలో మావోయిస్టులు సైతం తమ పంథాను మార్చుకోవాలన్నారు. నాడు సాయుధ పోరాటంలో వేల మందిని హతమార్చారని గిరిప్రసాద్ ని సైతం హతమార్చాలని ప్రయత్నించినప్పుడు తుపాకి గుండుకు ఎదురొడ్డి నిలిచారని నారాయణ తెలిపారు. ఈ దేశంలో టెర్రరిస్టుల పట్ల మోడీ మెతక వైఖరిని అవలంభిస్తూ మావోయిస్టుల విషయంలో మాత్రం సరిహద్దు సైన్యాలను దింపి అంతమొందించాల్సిన అవసరం ఏమిటని ఆయన ప్రశ్నించారు. మేము శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నామని చెబుతున్నా ఎందుకు చర్చలు జరపడం లేదన్నారు. ప్రశ్నించే వారిని చంపేస్తూ నియంత పాలనవైపు మోడీ అడుగులేస్తున్నారని ఇది దేశానికి అత్యంత ప్రమాదకరమన్నారు. మేము యుద్ధం వద్దంటే దేశ ద్రోహులన్నారని మరి యుద్ధం ఆపినమోడీ సర్కార్ ను ఏమనాలని నారాయణ ప్రశ్నించారు. ఈ దేశ రాజ్యాంగానికి మావోయిస్టుల నుంచి కానీ మరే ఇతరుల నుంచి కానీప్రమాదం లేదని ఆ ప్రమాదం బిజెపి వైపు నుంచి మాత్రమే పొంచి ఉందన్నారు. ఈ దేశంలో స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థల పైన మోడీ,అమిత్ షా లే దాడి చేస్తున్నారని సుప్రీం కోర్టును ప్రశ్నించింది కూడా ఉప రాష్ట్రపతి బిజెపి వారేనని ఆయన తెలిపారు. ఫెడరల్ వ్యవస్థను ధ్వంసం చేస్తూ దేశంలో లౌకిక, ప్రజాతంత్ర శక్తుల మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ దేశంలో కులగణన 2029 నాటికి పూర్తి చేయాలని ఈ దేశ చట్టసభలలో బిసిలకు రిజర్వేషన్ కల్పించాలని నారాయణ డిమాండ్ చేశారు. ఒకపక్క పన్నుల భారం మోపుతూ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని మరో పక్క గుజరాత్కు చెందిన ఆర్థిక టెర్రరిస్టులు రూ. 16లక్షల కోట్లు ఎగవేస్తే ఈ మోడీ ప్రభుత్వం ఏమి చేసిందన్నారు. 29 మంది ఆర్థిక టెర్రరిస్టుల్లో 28 మంది గుజరాత్ వారేనని అందులో ఏడుగురు మోడీ ఇంటి పేరు కలిగిన వారేనని నారాయణ తెలిపారు. ఆర్థిక ఉగ్రవాదులు టెర్రరిస్టుల కంటే ప్రమాదమని ఆయన తెలిపారు. నియంత పాలనకు ప్రయత్నాలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో ప్రజా చైతన్యానికి కృషి జరగాలని వామపక్ష లౌకికశక్తుల ప్రత్యామా న్నయం మాత్రమే దేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్ర తను కాపాడగలదన్నారు. రాజకీయం వ్యాపారమైందని రాజకీయ పార్టీల్లో అంతర్గత విబేధాలను సృష్టించి లబ్దిపొందేందుకు బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. అనైతిక రాజకీయాలకు పాల్పడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో వామపక్ష ఉద్యమం బలపడాలని నారాయణ పిలుపునిచ్చారు..





**- మావోయిస్టులు ఈ దేశ పౌరులు కారా : కూనంనేని**

మావోయిస్టులు ఈ దేశ పౌరులు కారా శాంతి చర్చలకు సిద్దమంటే ఎందుకు ప్రభుత్వం స్పందించడం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు. ప్రశ్నించే వారిని బిజెపి ప్రభుత్వం హతమారుస్తుందని ఆయన ఆరోపించారు. గిరిప్రసాద్ 29వ వర్ధంతి సభలో కూనంనేని మాట్లాడుతూ నాడు నైజం రక్కసి మూకలు ఐదువేల మందిని హతమార్చారని నాడు నిజాం ప్రభుత్వం ఏవిధంగా పట్టుకొచ్చికాల్చి చంపిందో ఇప్పుడు బిజెపి ప్రభుత్వం అదే పంథాను అనుసరిస్తుందన్నారు. నేరస్తులు, ఆర్థిక అరాచవాదులు సమాజంలో పెద్ద మనుషులుగా చెలమణి అవుతుంటే ప్రశ్నించే వారు ఏదో ఒక రూపంలో చంపబడటమో, జైల్లలో ఉండటమో జరుగుతుందని ఆయన తెలిపారు. అమితే దాహం ఎంత మందిని చంపితే తీరుతుందని కూనంనేని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సైతం మావోయిస్టులతో చర్చలు జరిపేది లేదంటున్నారని పని చేయాలనుకున్న ఆలోచనను, సిద్ధాంతాన్ని చంపేయడం ఎవరి తరం కాదన్నారు. ఈ దేశంలో అతిపెద్ద క్రిమినల్గా చెప్పుకునే అమితే ప్రజాస్వామ్యం గురించి రాజ్యాంగ భద్రత గురించి మాట్లాడటం -విడ్డూరంగా ఉందని ఆయన తెలిపారు. కా? గిరిప్రసాద్ లాంటి అనేక మంది యోధుల వారసత్వంతో ప్రజా పోరాటాలకు సిద్దం కావాలని కూనంనేని పిలుపునిచ్చారు. ఈ దేశ శత్రువులతో పోరాటం సాగించలేని పాక్ అక్రమిత కశ్మీర్ను దేశంలో విలీనం చేయలేని మోడీ తన సైన్యాలతో మధ్య భారతంలో లిఆదివాసీలపై అంతర్గత యుద్ధం చేస్తున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ చైతన్యానికి ప్రతీక అని ఈ గడ్డ పైన మతోన్మాదానికి, కుల మత రాజకీయాలకు -స్థానం లేదని ఆయన స్పష్టం చేశారు. డిసెంబరు 26న భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల ముగింపు సభ ఖమ్మంలో జరగనుందని ఐదు లక్షల మందితో ఖమ్మంలో కమ్యూనిస్టుల సత్తా ఏమిటో చూపాలని ఆయన కోరారు. మారిన రాజకీయ పరిస్థితుల్లో పోరాటాల్లో కాస్త వెనుకబడినా మరోసారి జూలు విదిల్చి ప్రజల పక్షాన పోరాటం కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా పోరాటాలే అమరులకు సరైన నివాళి అని ఆయన తెలిపారు. ఈ సభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా తదితరులు ప్రసంగించారు. సిపిఐ నగర కార్యదర్శి ఎస్ కె జానిమియా ఆహుతులను వేదికపైకి ఆహ్వానించగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుజ మ్ములజితేందర్రెడ్డి, మిరియాల రంగయ్య, యర్రా బాబు, గిరిప్రసాద్ తనయుడు నల్లమల చక్రవర్తి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, బిజి క్లైమెంట్, పోటు కళావతి, మహ్మద్ సలాం, -తాటి వెంకటేశ్వరరావు, సిహెచ్ సీతామహాలక్ష్మి, తోట రామాంజనేయులు, ఏపూరి రవీంద్రబాబు, మందడపు రాణి, మిడికంటి వెంకట రెడ్డి, రావి -శివరామకృష్ణ, అజ్మీర రామ్మూర్తి, జాగర్లమూడి రంజిత కుమార్, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, ప్రజా సంఘాల నాయకులు నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, మడుపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ప్రజా నాట్యమండలి కళాకారులు ఆలపించిన గేయాలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# దాడి చేసిన వారినొదిలేసి.. పోస్టులు పెట్టినవారిపై కేసులా?

**-మా పార్టీ పుట్టిందే ముస్లిం కోసం అంటూ మంత్రి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ సమాదానం చెప్పాలి**
**- విలేకర్ల సమావేశంలో బిజెపి పరిశీలన కమిటీ డిమాండ్**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

దేశ రక్షణ కోసం ప్రాణాలను ఫణంగా పెడుతూ ఆపరేషన్ సిందూర్ను విజయవంతం చేసిన ఆర్మీ జవన్లాకు మద్ధతుగా దేశ వ్యాప్తంగా తిరంగ యాత్రలు జరుగుతుంటే ఎక్కడా లేని విధంగా ఖమ్మంలో జాతీయవాదాన్ని నిర్మూలించే దిశగా, జాతీయవాదులపై దాడి చేయడం శోచనీయమని, ఇది కేవలం మంత్రుల అండతో జరిగిన దుశ్చర్య అని భారతీయ జనతా పార్టీ నేతలు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పుట్టిందే ముస్లింల కోసం అంటూ జిల్లాకు చెందిన మంత్రి వ్యాఖ్యలపై పిసిసి చీఫ్ మహేష్గౌడ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు సమాధానం చెప్పాలని, లేనిపక్షంలో ఆ మాట వాస్తవమేనని ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఖమ్మం నగరంలో జరిగిన తిరంగ యాత్ర సందర్భంగా ఓ వర్గానికి చెందిన ఇద్దరు వ్యక్తులు జాతీయవాదులపై చేసిన దాడి విషయాన్ని పరిశీలించేందుకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో విచారణ కమిటీ శనివారం ఖమ్మం జిల్లాలో పర్యటించింది. ఈ సందర్భంగా దాడిలో గాయపడిన బిజెపి ఖమ్మం జిల్లా లీగల్ అడ్వయిజర్ వెంకట్ గుప్తాను వారు పరామర్శించారు. అనంతరం నగరంలోని ఓ హెూటల్ లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్సీ అంజరెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్రెడ్డి, దళిత మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొప్పు బాషా, లీగల్సెల్ అడ్వయిజర్ రమేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావులు మాట్లాడారు. ఖమ్మం గడ్డపై త్రివర్ణ పతాకం ఎగరడం ఇదే తొలిసారి కాదని, దేశం కోసం వీరోచిత పోరాటం చేస్తున్న ఆర్మీ జవాన్లకు మద్దతుగా జరిగిన తిరంగ యాత్రపై దాడి చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా తిరంగ యాత్రలు జరుగుతున్నాయని, క్లిష్టమైన ప్రాంతాల్లోనూ ర్యాలీలను అడ్డుకున్న సంఘటన జరగలేదని, కానీ ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన దాడి దేశ భద్రతకు పెను ప్రమాదమన్నారు. కాంగ్రెస్కు చెందిన ఒక మంత్రి గతంలో ముస్లింల కోసమే తమ పార్టీ పుట్టిందంటూ చేసిన వ్యాఖ్యలే జాతీయవాదులపై జరిగిన దాడికి ఆజ్యం పోసిందని విమర్శించారు. ప్రధాన శాఖలకు ముగ్గురు మంత్రులున్న ఖమ్మం జిల్లాలో జాతీయవాదంపై జరిగిన దాడిని ఎందుకు ఖండించలేకపోయారని ప్రశ్నించారు. మతవిద్వేశాలు సృష్టించేలా వ్యాఖ్యలు చేసే మీలాంటి వారి అండ చూసుకొనే జాతీయవాదాన్ని వ్యతిరేకించడంతో పాటు, జాతీయవాదులపై దాడులకు దిగే దుస్థితి దాపురించిందని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడాలేని విధంగా తిరంగ యాత్రపై దాడి జరిగితే కనీసం ఖండించ డానికి కూడా మీకు మనసు రాలేదా? అని స్థానిక మంత్రులను ఉద్దేశించి ప్రశ్నించారు. ఆపరేషన్ సిందూర్ వల్ల ఫలితం ఏంటి? అని కొందరు చేస్తున్న వ్యాఖ్యలపై మాట్లాడుతూ "పాకిస్తాన్ ప్రధాని మావల్ల కాదు.. తప్పైందిరో మెర్రో" అని ఒప్పుకుంటున్నప్పటికీ.. అలాంటి వ్యాఖ్యలు చేసే వారికి సోయిలేకుండా పోతుందని ఎద్దేవా చేశారు. అమెరికా, చైనాలాంటి పెద్ద దేశాలు సైతం యుద్దానికి దిగాల్సిన పరిస్థితి వస్తే భారత్ వద్ద ఉన్న ఆయుధాలను చూసి నోరెళ్లబెడుతున్నాయని స్పష్టం చేశారు. తిరంగ యాత్ర భారతీయ జనతా పార్టీ ర్యాలీ కాదని, దేశ భద్రత కోసం అహర్నిషలూ పోరాడుతున్న జవాన్లకు మద్దతుగా జాతీయవాదులు, మేదావులు కలిసి చేస్తున్న మహెూన్నతమైన కార్యక్రమమని వివరించారు. అలాంటి కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన పోలీసు శాఖ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారనే నెపంతో బిజెపి శ్రేణులపై కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నేడు జిల్లాలో మహిళల నేతృత్వంలో సిందూర్ యాత్ర జరగబోతుందని, ఆపరేషన్ సిందూర్ను నిర్వహిస్తున్న ఇద్దరు మహిళా అధికారులతో పాటు, సిందూరాన్ని కోల్పోయిన మహిళలకు మద్ధతుగా ఈ కార్యక్రమం జరగబోతుందని, ఆ కార్యక్రమంలో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలు చేయకుండా, దేశంలో శాంతి నెలకొనేలా ముందుకు సాగాలని సూచించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్రెడ్డి ఆదేశానుసారం దాడి ఘటనపై విచారణ కమిటీ ఏర్పాటు చేశామని, పూర్తిస్థాయి నివేదికను అందిస్తామని స్పష్టం చేశారు. అలాగే 25న జరగబోయే సిందూర యాత్రకు మహిళామణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపికలకు విశేష స్పందన

## -అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మందుల వెంకటేశ్వర్లు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో 8,10,12 సం " రాల బాల బాలికలకు జిల్లాస్థాయిఎంపికలు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ ఎంపికలకు జిల్లా నలుమూలల నుండి 124 మంది బాల బాలికలు (బాలురు86, బాలికలు38,) పెద్ద ఎత్తున హాజరైనారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ మందుల వెంకటేశ్వర్లు తెలియజేసినారు.ఈ ఎంపికలలో అత్యంత ప్రతిభ చూపిన బాల బాలికలను జూన్ 1వ, తారీఖున సికింద్రాబాద్ లోని జింఖానా స్టేడియం లో జరగబోవు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేసి పంపుతామని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షఫిక్ అహమద్ తెలిపారు.

**గెలిచిన బాలబాలికల వివరాలు:**

**సంవత్సరాల బాలుర విభాగంలో:**

1) పి. ఉమేష్ చంద్ర ( తల్లంపాడు ),2) వి. శ్రీ విష్ణు ( ఖమ్మం),3) బి. ప్రణయ్ ( ఖమ్మం),4) బి. వి. వినయ్ ( ఖమ్మం )5) యం. విష్ణు ( ఖమ్మం ), 6) జె. మోహిత్ తేజ్.

**8 సంవత్సారాల బాలికల విభాగంలో**

7) సి.హెచ్. లాస్య శ్రీ ( ఖమ్మం ),8) పవం కీర్తి ( ఖమ్మం ),9) మేధస్వి ( ఖమ్మం ),10) ఎస్.కె. రితహా తరున్నుమ్ ( ఖమ్మం ),11) యం. దీక్షిత ( ఖమ్మం ), 12) జి. నవ్య.

**10 సంవత్సరాల బాలుర విభాగంలో:**

13) కె. పార్థు ( కల్లూరు ),14) ఎస్. అరీన్ (ఖమ్మం ),15) ఎస్.ఆర్యన్ ( ఖమ్మం ),16) యం. పునీత్ ( ఖమ్మం ),17) టి. కృష్ణన్ ( ఖమ్మం ),18) జి. ఉత్తేజ్ నాయక్ ( కల్లూరు ),19) పి. అలోక్ ( ఖమ్మం ),20) డి. దినేష్ ( ఖమ్మం ),

**10 సం "రాల బాలికల విభాగంలో:**





21) డి. లోహిత ( ఖమ్మం ),22) డి.అనుశ్రీ ( కల్లూరు ),23) ఆర్. ఖిత ( కొదుమూర్ ),24) టి. నిత్య ( ఖమ్మం ),25) ఎస్.కె సుహాన (ఖమ్మం ),

**12 సంవత్సారాల బాలుర విభాగంలో :**

26) ఇ. వరుణ్ ( ఖమ్మం ),27) ఎస్. ఉపిక్షిత్ (ఖమ్మం ),28) డి. సోమిత్ చంద్ర ( ఖమ్మం ),29) ఆర్. దక్షిత్ ( ఖమ్మం ),30) డి. లోక్షిత్ నాయక్ ( ఖమ్మం ),
31) టి. జశ్వంత్ ( ఖమ్మం ),

**12 సం "రాల బాలికల విభాగంలో**

32) యం. భవిత ( ఖమ్మం ),33) బి. రుతిక ( ఖమ్మం ),34) ఎస్. గాయత్రి ( కొదుమూరు ),35) ఎస్. హర్షిత ( కొదుమూరు ),36) పి. రిషిత (గొల్లగూడెం), 37) బి. తేజశ్రీ ( మల్లెమడుగు )ఈ ఎంపికల కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ చీఫ్ కోచ్ మహమ్మద్ గౌస్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కోశాధికారి పి.డి. సుధాకర్, వ్యాయామ ఉపాధ్యాయులు నక్క వెంకటేశ్వర్లు, రవికుమార్, కృష్ణయ్య, ముజాహిద్, నవీద్, కోచ్ మహమ్మద్ హలీం, సీనియర్ అథ్లెట్ ప్రియాంక, బాలబాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ది గ్రేట్ లీడర్ రాందాస్ నాయక్

## -కాంగ్రెస్ పార్టీ కి రుణపడి ఉంటాం

## -రాష్ట్రపతి అవార్డు గ్రహీత నాగబత్తిని భాస్కర్ రావు

**వైరా సూర్య మేజర్ న్యూస్ :-**

అనునిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యలను గుర్తించి రాజకీయాలకతీతంగా ప్రజా సమస్యలు తీర్చే గొప్ప నాయకుడే మాలోతు రాందాస్ నాయక్ అని రిటైర్డ్ ఉపాధ్యాయుడు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత నాగబత్తిని భాస్కరరావు అన్నారు.వివరాల్లోకి వెళ్తే వైరా పట్టణానికి చెందిన నాగబత్తిని భాస్కరరావుకు ఇద్దరు కుమారులు.కొంతకాలం క్రితం వరకు పెద్ద కుమారుడు యూకే లోని కేంబ్రిడ్జి యూనివర్సిటీలో ప్రభుత్వ ఉద్యోగిగా కొనసాగుతుండగా, చిన్న కుమారుడు అమెరికాలో ఉద్యోగం చేసుకుంటూ అక్కడే స్థిరపడిపోయాడు.దీంతో తల్లిదండ్రులకు అండగా ఉండాలని పెద్ద కుమారుడు నాగబత్తిని సత్యార్థి సంకల్పించి తల్లిదండ్రుల కోరిక మేరకు వైరా కు తిరిగి వచ్చాడు. పెద్ద కుమారుడు మంచి ఉద్యోగంతో కళ్లముందే ఉంటే బాగుండు అనుకున్న తరుణంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చొరవతో సింగరేణి కాలరీస్ సహకారంతో నిరుద్యోగ యువతీ యువకుల కోసం పెద్దపెద్ద ప్రైవేట్ కంపెనీలతో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు హాజరైన తమ పెద్ద కుమారుడికి ఆరు లక్షల ప్యాకేజీ తో ఆరోగ్య



మిత్ర కంపెనీలో బిజినెస్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎంపికయ్యాడని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే నిర్వహించిన ఈ జాబ్ మేళా తో ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పన కల్పించడమే కాకుండా, మాలాంటి ఎంతోమంది తల్లిదండ్రులకు తమ బిడ్డలు మంచి ప్యాకేజీ తో కళ్ళముందే ఉద్యోగాలు కల్పించడం ఆనందదాయక విషయమని అన్నారు. తమ బాధను గుర్తించి తమ సమస్యను తీర్చిన కాంగ్రెస్ పార్టీకి, స్థానిక ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ రుణపడి ఉంటామని తెలియజేశారు.

# ఈఎంఆర్ఐ,గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ

## -ఉమ్మడి జిల్లా మేనేజర్ శివకుమార్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

నవజాతి శిశువుల మరణాల నివారణే లక్ష్యంతో నియోనేటల్ సేవలు అందిస్తున్నట్లు ఈఎంఆర్ఐ, గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ శివకుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సీహెచ్సీ ఆసుపత్రి వద్ద శనివారం నియోనేటల్ వైద్య సేవలు గురించి అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఖమ్మం జిల్లా లో 21,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 28,108 అంబులెన్స్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.ఒక్కో వాహనం



కనీసం నెలకు 120 వివిధ రకాల సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ రకాల అత్యవసరాలలో హస్పిటల్ కు వెళ్లాలని అనుకునే వారు తప్పకుండా 108 సేవలను వినియోగించుకోవాలని సూచించారు.జిల్లా కు తొలిసారిగా నియోనేటల్ వాహనం మంజూరైనట్లు తెలిపారు. ఈ వాహనం ద్వారా వైద్య సేవలు పొందేందుకు అవసరమైన అవగాహన కోసం వైద్యులకు ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు దుర్గాప్రసాద్ న్యూ లెటర్ అంబులెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక సంఘము-వైరా

## -మహిళల చేతిలో మొక్కల సంరక్షణ

## -చింతా వేణు, మున్సిపల్ కమీషనర్

**వైరాసూర్యమేజర్ న్యూస్::-**



లిఅమృత్ 2.0 లో భాగంగా ఉమెన్ ఫర్ ట్రీ లో కార్యక్రమం లో భాగంగా పురపాలక సంఘము వైరా పరిధిలో సోమ వంం నల్ల చెరువు కట్ట ప్రక్కన మొక్కలు నాటి వాటిని 2 సంవత్సరాల వరకు పర్యవేక్షణ, సంరక్షణ చేయుపనులను డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు కేటాయించి వారికి పనులు అప్పచె ప్పడము జరుగుతుంది అని మున్సిపల్ కమీషనర్ చింతా వేణు తెలిపారు, ఈ సందర్భంగా సోమవరం నల్ల చెరువు ప్రాంతంలో జరి గిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలననుసరించి మహిళా సంఘసభ్యలకు ఇక నుండి మొక్కలు పెంచి సంరక్షణ చేయుటకు గాను ఉమెన్ ఫర్ ట్రీ కార్యక్రమమును ఏర్పాటు చేశారు అన్నారు. దీనిద్వారా మహళలకు ఉపాధి కల్పనతో పాటు పట్టణంలో పచ్చదనం పెంపు జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా మహిళ సంఘము సభ్యులకు చెట్లు పెంపకం నకు సంబంధించిన స్థల పరిశీలన చేయుట జరిగింది. అనంతరం మొక్కలు ఎలా పెంచాలో వివరి ంచారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీమాన్య , మెప్మా డి ఎం సి సుజాత గారు, మెప్మా టిఎంసి బండారుపల్లి వెంకటేశ్వర్లు గారు, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ వెంకటరావు గారు, డ్వాక్రా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉదయలక్ష్మి జన్మదినం... పెద్దల సమక్షంలో

## -గోశాలకు ట్రాక్టర్ గడ్డి గో గ్రాసం విరాళం అందించిన

## -తల్లిదండ్రులు మాటూరి శ్రీదేవి - సుబ్రహ్మణ్యం

## -గోశాలకు గడ్డి అందించిన వారిని అభినందించిన

## -ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రేగూరి హనుమంతరావు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి అధ్యక్షుడు డాక్టర్ నాగు బండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉదయ్ సాయి ఏజెన్సీ సుగుణ బేకరీ మాటూరి శేషగిరిరావు మనవరాలు మాటూరి శ్రీదేవి సుబ్రమ ణ్యం దంపతుల కుమార్తె ఉదయలక్ష్మి జన్మదినం సందర్భంగా ఖమ్మం శ్రీ వెంకటేశ్వర గోశాలకు ఒక ట్రాక్టర్ గడ్డి గో గ్రాసం విరాళంగా అందించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వియన్ గోల్డెన్ స్టార్ కె సి జి యఫ్ శ్రేయోభిలాషి వాసవి ప్రదాత రేగూరి హనుమంతరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ...
శ్రీ వెంకటేశ్వర గోశాలకు గడ్డిని అందించిన కుటుంబ సభ్యులను అభినందించారు. మనుషులకు సహాయం చేయటమే కాదు మూగ జీవులు అయినటువంటి పశువులకు గో గ్రాసం కూడా అందించే వారిగా ప్రతి ఒక్కరు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం మాజీ అధ్యక్షుడు యర్రా నాగేశ్వరరావు, రీజియన్ చైర్మన్ తెల్లాకుల అశోక్,డిస్ట్రిక్ ఇంచార్జి దోసపాటి చంద్రశేఖర్, తెల్లాకుల జయశ్రీ,కొత్త క రుణ, బో నగిరి రామ శేషయ్య,,కొత్త క్రాంతి కిరణ్,దోసపాటి అచ్యుతరామయ్య, ఎందురి బ్రహ్మం కుటుంబ సభ్యులు ఆత్మీయులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లలా సాగుతున్న ప్రజా ప్రభుత్వ పాలన....

-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
-నిర్ణీత గడువులోపు గ్రామాలలో అంతర్గత రోడ్లు నిర్మాణ పనులు పూర్తి చేయాలి
-తిరుమలాయపాలెం మండలం లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రివర్యులు పొంగులేటి
-సంక్షేమం, అభివృద్ధి జోడెడ్ల ప్రజా ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.
-శనివారం మంత్రి, తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.





**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
తిరుమలాయపాలెం మండలం రాకాసి తండా నుండి మన్నెగూడెం వరకు 3.75 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు, పాతర్లపాడు క్రాస్ రోడ్ నుండి రావి చెట్టు తండా రోడ్డు వరకు 27 కోట్ల అంచనా విలువతో రెండు వరుసల రహదారిగా అభివృద్ధి పరుచు పనులు, మహ్మదాపురంలో బోడతండ నుండి సుబ్లేడు, మేడిదపల్లి రోడ్డు నుండి భవాని గుడి వరకు 3.15 లక్షలతో బిటి రోడ్డు, తెట్టెలపాడు గ్రామంలో ఏడు అంతర్గత సిసి రోడ్లు, గోపాలపురం నుండి జల్లేపల్లి వరకు 38 కోట్ల రూపాయిలతో రెండు వరసల రహదారి పనులకు, చిన్న పోచారం నుండి కిష్టాపురం తాళ్ళచెరువు జెడ్పి రోడ్డు వరకు 2. 80 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. జీళ్ళచెరువు గ్రామంలో సూర్యాపేట- అశ్వరావుపేట రోడ్డు నందు 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామం, మండలంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే, అభివృద్ధి పనులు సైతం చేపట్టామని, పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి లకు ప్రాధాన్యత నిస్తూ పాలన సాగిస్తుందని అన్నారు. ప్రభుత్వం రేషన్ కార్డు ద్వారా నిరుపేదలకు ఉగాది నుండి సన్న బియ్యం సరఫరా చేస్తుందని, ఇందిరమ్మ కమిటి అందించిన జాబితా ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను మొదటి విడతలో నిరుపేదలకు అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎక్కడా చిన్న పొరపాటు జరగడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పథకం క్రింద యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చామని, యాసంగి సీజన్ లో కూడా రైతులకు బోనస్ చెల్లిస్తామని అన్నారు. రైతులకు ఉన్న భూ సమస్యలను అధికారులు నేరుగా గ్రామాలకు వచ్చి పరిష్కరించే దిశగా భూ భారతి చట్టం ద్వారా చర్యలు తీసుకున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ క్రింద పేద కుటుంబానికి కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం అందించేందుకు పరిమితిని 10 లక్షలకు పెంచామని అన్నారు. పేదల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, గ్రామీణ నిరుపేదలకు ఇచ్చిన భరోసా ప్రకారం చిత్తశుద్ధితో పనిచేస్తామని, ఇచ్చిన ప్రతి మాటను పేదవానికి చేర్చడానికి చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి అన్నారు. మంత్రి తన పర్యటనలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఏడిఏ సరిత, తిరుమలాయపాలెం తహసీల్దార్ లూథర్స్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.

# సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## -ఇందిరమ్మ ఇళ్ల ను శర వేగంగా పూర్తి చేసుకోవాలి,-ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
తెలంగాణ ప్రభుత్వం సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి అన్నారు. మండలం లోని చెరువుమాధారం, బుద్దారం, నేలకొండపల్లి, గువ్వలగూడెం గ్రామాలలో శనివారం పర్యటించారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను అమలు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు నిర్మాణాలు శర వేగంగా పూర్తి చేయాలని సూచించారు. వర్షాలు పడుతున్నందున్న రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించే సమయంలో ప్రభుత్వం విత్తనాలు సరఫరా చేస్తుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతాంగం కోసం అనేక సంకేమ పదకాలు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ కు దక్కుతుందని అన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నందున అభివృద్ధి పొలాలు జిల్లాకు ఎక్కువగా అందుతున్నాయని అన్నారు. పార్లమెంటు పరిధిలో 14 కోట్లతో సీసీ రోడ్లు డ్రైనేజీల నిర్మాణం కోసం ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రణాళిక ప్రకారం సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థాయి కార్యకర్తలందరికీ అండగా నిలుస్తామని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు నాయకులు శాఖ మూరి రమేష్, మామిడి వెంకన్న, జెర్రిపోతుల అంజని, బచ్చలకూరి నాగరాజు, బాలాజీ,నెల్లూరి భద్రయ్య, జెర్రిపోతుల సత్యనారాయణ,మామిడి సుభద్ర, కడియాల నరేష్, వడ్డే జగన్,మేక వెంకటేశ్వర్లు,గుండా బ్రహ్మ,హనుమంతరావు కమ్మినేని విజయ్,కైలాస వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# పంపిణీకి సిద్ధంగా ఉన్న పచ్చిరొట్ట విత్తనాలు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
వానాకాలం సీజన్ ప్రారంభమైంది. రైతులకు అవసరాలకు తగ్గట్టుగా విత్తనాలను తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ సిద్ధంగా ఉంచిది. తిరుమలాయపాలెం కు ఇప్పటికే పచ్చిరొట్ట, జనుము, జీలుగతోపాటు విత్తనాలను సంస్థ సరఫరా చేసింది. విత్తనాల పంపిణీ కార్యక్రమం 26. 5.2025 నాడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం తిరుమలాయపాలెం నందు కలదు కావున రైతు సోదరులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొనగలరు మండలానికి 250 క్వింటాళ్ల జిలుగులు, 150 క్వింటాళ్ల జనుము మరియు 5 క్వింటాళ్ల పిల్లి పెసర విత్తనాలు వచ్చినాయి జిలుగుల ధర 30 కేజీల బస్తా 2137.50 రూపాయలు, జనుము 40 కేజీల బస్తా రూపాయలు 2510పిల్లి పెసలు 20 కేజీల బస్తా రూపాయలు 2055 **పచ్చిరొట్టతో లాభాలు**-భూమి భౌతిక, రసాయన, జీవ లక్షణాలు వృద్ధి చెందుతాయి. తక్కువ ఖర్చుతో నేలకు సేంద్రియ పదార్థాన్ని ఎక్కువ మోతాదులో అందించే వీలు కలుగుతుంది. నేలకు పోషకాలను నిలుపుకునే శక్తి పెరుగుతుంది. నేల గుల్లబారి, గాలిప్రసారం పెరగడంతోపాటు మురుగునీటి వ్యవస్థ మెరుగుపడుతుంది. సేంద్రియ పదార్థం నేలకు అందడంవల్ల నేలలో సూక్ష్మజీవులు వృద్ధి చెంది అనేక జీవ రసాయన చర్యలు జరిగి, లభ్యం కాని స్థితిలో ఉన్న పోషకాలు మొక్కలకు అందుబాటులోకి వస్తాయి. పచ్చిరొట్ట పైర్ల సాగువల్ల పంటలకు చీడపీడల ఉధృతి తగ్గుతుంది. పచ్చిరొట్ట పైర్లను కలియదున్నడం వల్ల తరువాత వేసే పంటకు సిఫార్సుచేసిన నత్రజనిని 25 శాతం వరకు తగ్గించి వాడుకోవచ్చు. పచ్చిరొట్ట పైర్లసాగు వల్ల చౌడు నేలలను కూడా పునరుద్ధరించుకొని, ఆ నేల ఉత్పాదకతను పెంచుకోవచ్చు.**జీలుగ**-చౌడు భూములు, వరి పండించే భూములకు అనుకూలం. తేలికపాటి, ఇసుక నేల్లో సాగు చేయవచ్చు. వేరు బెడిపెలు ఎక్కువ ఉండి, నత్రజని స్థిరీకరణ ఎక్కువ చేస్తుంది. ఎకరానికి 12-15 కిలోల విత్తనం అవసరం. దీనిని పూత దశలో కలియదున్నడం వల్ల ఎకరానికి 8-10 టన్నుల పచ్చిరొట్ట లభిస్తుంది. ఒక టన్ను రొట్టలో 6 కిలోల నత్రజని, 1-1.5 కిలోల భాస్వరం, 5 కిలోల పొటాష్ ఉంటాయి.

**జనుము**-అన్నిరకాల నేలల్లో సాగు చేయవచ్చు. పచ్చిరొట్టగా, పశుగ్రాసంగా ఉపయోగపడుతుంది. ఎకరానికి 12-15 కిలోల విత్తనం చల్లుకోవాలి. పూత దశలో కలియదున్నుకోవాలి. ఎకరానికి సుమారు 4-6 టన్నుల పచ్చిరొట్ట లభిస్తుంది. ఒక టన్ను పచ్చిరొట్టలో కిలో నత్రజని, 1 కిలో భాస్వరం, 5 కిలోల పొటాష్ ఉంటుంది. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ప్రస్తుతం రైతులు అధిక దిగుబడులే లక్ష్యంగా రసాయన ఎరువులు మోతాదు మించి వాడుతూ, సేంద్రియ ఎరువులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. దీని వల్ల పంట దిగుబడులు పెరగక పోగా భూమిలోని పోషకాల సమతుల్యత దెబ్బతిని పంట భూములు నిస్సారంగా మారుతున్నాయి. ఈ పరిస్థితిని అధిగమించి సుస్థిరమైన దిగుబడులు పొందాలంటే భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను వాడుతూ సేంద్రియ ఎరువులను పోషకాల యాజమాన్యంలో ఒక భాగంగా చేయాల్సిన అవసరం ఉంది. ఈ మధ్యకాలంలో సేంద్రియ ఎరువులైన పశువుల ఎరువు, వర్మీకంపోస్టు లభ్యత నానాటికి తగ్గిపోతున్న తరుణంలో రైతులు పచ్చిరొట్టపైర్ల సాగును పంటల సరళిలో ఒక భాగంగా చేసుకోవాలి. చేసుకోవాలని తిరుమలాయపాలెం వ్యవసాయ శాఖ అధికారి సీతారామరెడ్డి తెలిపారు